కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 40 విశాఖపట్నం, 17 నవంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మైనారిటీల అభ్యున్నతికి విశేష కృషి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని మైనారిటీలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడమే కాకుండా, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డా. ఇక్బాల్ అహ్మద్ ఖాన్ తెలిపారు. మైనారిటీల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మైనారిటీలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పారసీల సమస్యల వినతుల స్వీకరణ కార్యక్రమం రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ అధ్యక్షతన గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.

ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మైనారిటీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. గతేడాది మే నెల 9న కమిషన్ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలను స్వీకరించడం జరిగిందన్నారు. నాటి నుండి మైనారిటీల సమస్యలపై వినతులను స్వీకరించి, వాటిని ప్రభుత్వానికి నివేదించడమే కాకుండా, సంబంధిత శాఖాధికారుల ద్వారా పరిష్కారం చేస్తున్నట్లు భరోసా ఇచ్చారు. ఈ కమిషన్ గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉన్నందున అంత దూరం రాలేని పేద ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పారసీల సమస్యల పరిష్కార దిశగా కమిషన్ మీ ముంగిటకు వస్తుందన్నారు. అందులో భాగంగానే గతంలో కర్నూలు, ఇప్పుడు విశాఖపట్నంకు కమిషన్ హాజరైనట్లు

(మిగతా 2లో)

## ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు పటిష్ట చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యంత పారదర్శకతతో కూడిన ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని, సమన్వయంతో ముందుకెళ్తున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. ఇంటింటికీ సర్వే నిర్వహిస్తూ డూప్లికేట్లను గుర్తిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్,

(మిగతా 2లో)

## జిల్లా పరిషత్ వైస్- చైర్ పర్సన్‌గా సుంకర గిరిబాబు ఏకగ్రీవ ఎన్నిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్- చైర్ పర్సన్ గా సుంకర గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జెడ్పీ వైస్ - చైర్ పర్సన్ పదవికి ఎన్నిక జరగ్గా.. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ డా ఎ. మల్లిఖార్జున ప్రకటించారు. జడ్పీ వైస్- చైర్ పర్సన్ ఎన్నిక కోసం ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ జారీ చేశారు. జడ్పీ వైస్- చైర్ పర్సన్ ఎంపిక కోసం గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వైయస్సార్సీపీ కు చెందిన 25 మంది జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు. జెడ్పీ చైర్ పర్సన్ , ముంచింగిపుట్టు జడ్పీటీసీ సభ్యురాలు జె సుభద్ర జడ్పీ వైస్ - చైర్ పర్సన్ పదవికి పద్మనాభం జడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు పేరును

(మిగతా 2లో)

## రైల్వే డీఆర్ఎంతో జీవీఎల్ భేటీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు విశాఖ ఈస్ట్ కోస్ట్ రైల్వే డి.అర్.ఎం సౌరబ్ ప్రసాద్‌ని కలిసి

(మిగతా 2లో)

## చంద్రబాబు కేసులో వాదనలు పూర్తి


### కేసు రిజర్వు




ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్కిల్ స్కాంలో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసుకున్న రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఇవాళ హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు లాయర్లకూ, ప్రభుత్వ న్యాయవాదులకూ మధ్య వాడీవేడీ వాదనలు సాగాయి. స్కిల్ కేసులో రిమాండ్ లో ఉంటున్న చంద్రబాబుకు ఆరోగ్య సమస్యల కారణంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో ఇవాళ రెగ్యులర్ బెయిల్ పై వాదనలు సాగాయి.

ఇవాళ ముందుగా ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన

(మిగతా 2లో)



జన్మదిన శుభాకాంక్షలు

హైందవ జాతి గర్వించదగిన అత్యున్నత
ఆధ్యాత్మిక శిఖరం, శంకరాచార్య
విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు

శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి
జన్మదినం సందర్భంగా
యావన్మంది భక్తులు, వేద విద్యార్థులు,పీఠం కరసేవకులు, అభిమానులకు శుభాకాంక్షలు.

ఇట్లు
సూరంపూడి విశ్వతేజ. 9346115789 మరియు
విశాఖ సమాచారమ్ ప్రతినిధులు, సిబ్బంది.

# ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కోరారు. కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల వారితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణించిన, వేరే ఊరు వెళ్లిపోయిన, రెండు చోట్ల నమోదు చేయబడినటువంటి ఓటర్లను గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. జనవరి 5వ తేదీన తుది జాబితా తయారు చేస్తారని కాబట్టి డిసెంబర్ 9 వ తేదీ లోగా మార్పులు చేర్పులను గూర్చి ఈఆర్వోలు లేదా ఏఈఆర్వోలకు లేదా కలెక్టర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో దొర్లిన, ఫిర్యాదు వచ్చిన తప్పులను సరిచేయడం, తొలగించడం లేదా నమోదు చేయడం గూర్చి బి ఎల్ ఓ లకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితా నమోదులో తొలగింపులు లో ఉద్దేశపూర్వకంగా ఏమైనా తప్పులు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన వారి ఓట్ల తొలగింపునకు ఆ వ్యక్తి యొక్క రేషన్ కార్డు, పింఛను తొలగింపుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవచ్చన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు సిహెచ్. అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో జిల్లా యంత్రాంగం కృషిని అభినందించారు. నర్సీపట్నంలో తొలగించవలసిన ఓట్లను ఈఆర్వో అయిన ఆర్డీవోకి తెలియజేసిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. చేర్పులు మార్పులు తొలగింపులు పక్కాగా చేయాలని కోరారు. రెండు ప్రదేశాలలో ఓట్లు కలిగి ఉన్న వారిని గుర్తించి వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. బిఎల్ఓ లకు పూర్తి అవగాహన కలిగించి, నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వైసీపీ ప్రతినిధి అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో జిల్లా యంత్రాంగం పగడ్బందీగా వ్యవహరిస్తున్నారనీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సవరణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ బి దయానిధి, ఈఆర్వోలు ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, రామలక్ష్మి, మనోరమ తెలుగుదేశం పార్టీ తరపున వంగలపూడి అనిత, పీలా గోవింద సత్యనారాయణ, బిజెపి తరపున డి.పరమేశ్వర రావు సిహెచ్. నాగేశ్వరరావు, కే.హరినాథ్ బాబు (ఆమ్ఆద్మీ) (బిజెపి) ఎస్.వి.వి.రామచంద్రరావు (బి.ఎస్.పి) తదితరులు పాల్గొన్నారు. ఏఈ ఆర్వోలు ఎంవి రత్నం, తిరుమల బాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఏ.తులసీరామ్. తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాడేరులో స్పందన

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈనెల 17 వ తేదీ శుక్రవారం పాడేరు లో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు.

**పంచాంగం**

శుక్రవారం 17-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : శు. చవితి ఉ. 11.33
నక్షత్రం : పూర్వాషాఢ రా. 02.38
వర్జ్యం : ప. 12.42 ల 02.15

# అనకాపల్లినియోజకవర్గయాదవ సంక్షేమ సంఘంనూతనకార్యవర్గంఏర్పాటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని అనకాపల్లిజిల్లాసంఘం ప్రధాన కార్యాలయంలో జిల్లా ప్రధానకార్యదర్శి కరకసోము నాయుడు యాదవ్ అధ్యక్షతన అనకాపల్లిజిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ భరణీకాన సాయినాధరావు ( బాబూరావు ) యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి సబ్బిశ్రీనివాసరావు , జిల్లా గౌరవ అద్యక్షులు భరణికాన నరసింహమూర్తి , జిల్లా ఉపాధ్యక్షులు వియ్యపు సింహాచలం, జిల్లా సీనియర్ నాయకులు ఒమ్మి నర్సింగరావు ( వంశీ), జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బంధం వెంకటరమణ సమక్షంలో అనకాపల్లి నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘంనియోజకవర్గ అధ్యక్షులుగా పంచదార్ల సూరిబాబు యాదవ్ ,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఒమ్మి రాముయాదవ్ గౌరవ అధ్యక్షునిగాగోకివాడ శ్రీరాములు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్గా మొల్లి నాగు యాదవ్, వర్కింగ్ కార్యదర్శిగా కుండల రామకృష్ణ యాదవ్ సహాయ కార్యదర్శిగా యేదూరీ అప్పలరాజు యాదవ్, కోశాధికారిగా అయితరాము యాదవ్ ఉపాధ్యక్షుల్లుముచ్చి కొండల రావు యాదవ్ బోయిన రమణ యాదవ్వాయిబోయిన్ నర్సింగ్ యాదవ్ కురందాసు నాయుడు యాదవ్కొయ్య భాస్కరరావు యాదవ్ ప్రచార కార్యదర్శిగా నంబారు సత్యారావు యాదవ్ మీడియా సెల్ అధ్యక్షులుగా బొట్టా శ్రీను యాదవ్ అధికార ప్రతినిధి గామొల్లి భాను యాదవ్ సమన్వయకర్త గాబర్ల నాగరాజు యాదవ్ సలహా దారులుగా గోకివాడ నాగేశ్వరరావు యాదవ్ సెక్రటరీగా ఈగల వెంకు నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీలు గాకోన దుర్గాప్రసాద్ యాదవ్ శిర అప్పారావు యాదవ్ లను మిగతా కార్యవర్గసభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బాలల నేత్ర సంరక్షణా వారోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బాలల నేత్ర సంరక్షణా వారోత్సవాలు హనుమంతువాక, ఎల్ వి ప్రసాద్ నేత్రవైద్యశాలలో ఈనెల 13 నుంచి 19 వరకు జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, వద్ద ఉన్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల నేత్ర వక్రీభవన లోపాలు పై అవగాహన కలిగించు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 19 న ఉదయం 6.00 గంటలకు కాళీమాత టెంపుల్, బీచ్ రోడ్డు వద్ద నుండి బాలల నేత్ర సంరక్షణా వాక్ నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్. స్నేహల్ గణత్ర, పిల్లల నేత్ర వైద్య నిపుణులు మాట్లాడుతూ వక్రీభవన పెరుగుదలకు దోహదపడే లోపాలు జన్యుసంబందిత, తల్లితండ్రులలో ఒకరికి లేదా ఇద్దరికీ హ్రస్వ దృష్టి వంటివి ఉంటే అవి పిల్లలలో వక్రీభవన లోపాలు పెరుగుదలకు కీలకమవుతాయి అన్నారు.

ఈసందర్భంగా డాక్టర్. వీరేందర్ సచ్ దేవా పిల్లల నేత్ర వైద్య నిపుణులు మాట్లాడుతూ గుర్తించని చికిత్స చేయని వక్రీభవన లోపాలు పిల్లల అభివృద్ధి పైన తీవ్ర ప్రభావం చూపుతాయి అన్నారు.

మయోపియా ఉన్న పిల్లలు తీవ్రమైన కంటి యొక్క క్లిష్టపరిస్థితులను రెటీనా నిర్లిప్తత, గ్లాకోమా కంటిశుక్లం వంటివి దృష్టి కోల్పోవటానికి దారితీస్తాయి అన్నారు. పుస్తకాలు దగ్గరగా పెట్టుకు చదుతున్న లేదా టెలివిజన్ ను దగ్గరగా చూస్తున్న, స్కూల్ లో బ్లాక్ బోర్డు స్పష్టంగా కనిపించక పోయిన, తరచూ తలనొప్పి రావటం మరియు కళ్ళకు అలసట, కళ్ళను నలుపుకుని చూడటం వంటివి పిల్లలు చేస్తుంటే వెంటనే చికిత్స చేయించాలి. పిల్లలు టి.వీ చూసే సమయం నియంత్రించుట, ప్రతిరోజూ కనీసం ఆరు బయట ఒక గంటసేపు గడిపేటట్లు చూడటం, చదివేటప్పుడు 15 అంగుళాల దూరం 60 డిగ్రీల యాంగిల్ ఉండేలా చూస్తే వక్రీభవన లోపాల నివారణకు ఉపకరిస్తాయి అన్నారు.

కుటుంబాలు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు ప్రభుత్వాలు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన ఆవశ్యకతను డాక్టర్. వీరేందర్ వివరించారు.

# వై ఏపీ నీడ్స్ జగన్ పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు అన్నారు. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం యలమంచిలి మండలం పురుషోత్తపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తపురం గ్రామానికి 2019 జూన్ నుంచి 2023 వరకూ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను నూతన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్,వైస్ ఎంపిపి రాజాన శేషు పుష్పగుచ్ఛంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాయ, మోసం, దగా, పచ్చి అబద్ధాలకు మారుపేరైన చంద్రబాబును జనం విశ్వసించడం లేదన్నారు. నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు.గ్రామంలో ఎస్సి కాలనీకి అనివార్యమైన రోడ్డు నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ రాజాన శేషు నిర్విరామంగా, పట్టుదలతో కృషి చేసి కాలనీకి రోడ్డు తెప్పించారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మద్దని విశ్వసనీయత, అభివృద్ధి కార్యక్రమాలు,ప్రతీఒక్కరికి అందిన సంక్షేమ పథకాలను చూసి జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలంతా ఓటు వేయాలన్నారు. అనంతరం వైసీపీ జెండాను ఎగురవేశారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా కంటి వెలుగులో మంజూరైన కళ్ళజోళ్లని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్,మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్,రేగుపాలెం సర్పంచ్ రాజాన మహాలక్ష్మి శ్రీను,ప్రజలు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## మైనారిటీల అభ్యున్నతికి విశేష కృషి

గుర్తుచేశారు. మైనారిటీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కావున మైనారిటీలకు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా, వాటిని లిఖిత పూర్వకంగా కమీషన్ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. సమస్యలను సంబంధిత శాఖాధికారుల ద్వారా అర్జీదారునికి తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నుండి వచ్చిన మైనారిటీల నుండి 48 సమస్యలను, ఫిర్యాదులను కమీషన్ స్వీకరించింది. వాటిని సంబంధిత అధికారులకు పంపి, వారి నుండి నివేదికలు తెప్పించుకొని న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం మైనారిటీల శ్రేయస్సు కోసం ఎంతగానో కృషి చేస్తుందని, వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని అన్నారు. వాటి పట్ల మైనారిటీలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి, వారికి పథకాలు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చేయాలని చైర్మన్ అధికారులను కోరారు.

మైనారిటీ కమిషన్ మెంబర్ సయ్యద్ హిదయతుల్లా మాట్లాడుతూ తొలిసారిగా కమిషన్ కర్నూలు జిల్లాలో పర్యటించిందని, రెండవ కార్యక్రమంగా విశాఖపట్నంలో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు , పారసీలు మొదలగు మతాల వారి సమస్యల పరిష్కారం కొరకు మైనారిటీ కమిషన్ పనిచేస్తుందని తెలిపారు. మైనారిటీల సమస్యలు మరియు సంబంధిత సంస్థల సమస్యలు తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్న సంగతిని ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలోని మైనారిటీల సమస్యలు విని పరిష్కరించాలన్న ఉద్దేశంతో కమిషన్ మీ ముంగిటకు రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చైర్మన్ తన బాధ్యతలను స్వీకరించిన నాటి నుండి ఇప్పటివరకు 67 సమస్యలకు కమిషన్ శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందని, ఇది ఎంతో శుభదాయకమన్నారు.

మైనారిటీ కమిషన్ మెంబర్ షేక్ సైఫుల్లా మాట్లాడుతూ మైనారిటీల సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకు విశాఖకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మైనారిటీ లకు చెందిన అన్ని సమస్య లతో పాటు భూ తగాదాలు, ఆక్రమణలు, ధ్రువీకరణ పత్రాల జారీలో సమస్యలు వంటి వాటిపై కమిషన్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి ఎస్.జ్యోతి మాధవి మాట్లాడుతూ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మైనారిటీ లకు చెందిన సమస్యలను, ఫిర్యాదులను కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లవచ్చని, లేదా తమ కార్యాలయంలో అందజేస్తే వాటిని కమిషన్ కు పంపుతామని ఆమె వివరించారు.

**మైనారిటీ కమిషన్ స్వీకరించిన కొన్ని వినతులు....**

విశాఖపట్నం దసపల్లా హిల్స్ నుండి సతీందర్ సింగ్ సేతి చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేస్తూ తనపై పోలీసులు అక్రమ కేసులు, అట్రాసిటీ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని, కావున తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ భవనాలు, పథకాలు శంకుస్థాపన కార్యక్రమ శిలాఫలకాలపై మైనారిటీ వర్గాలకు చెందిన పేర్లు రాయడం లేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయనగరం జిల్లా భోగాపురం నుండి షేక్ మదీనా సాహెబ్ మైనారిటీ కమిషన్ ఛైర్మన్ కు దరఖాస్తు సమర్పించారు.

అంగన్వాడి టీచర్లు, వర్కర్ల నియామకాల్లో మైనారిటీలకు అవకాశం కల్పించాలని, వక్ఫ్ బోర్డుకు మౌలిక వసతులతో పాటు ఫర్నిచర్ కల్పించాలని కోరుతూ శ్రీకాకుళం నుండి జామియా మసీద్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షులు మహిబుల్లా ఖాన్ వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సమావేశంలో కమీషన్ వైస్ చైర్మన్ ఎ.జాషువా డేనియల్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ సాహు, కమిషన్ సభ్యులు జితేందర్ జీత్ సింగ్, ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులు, జైనులు, పారసీల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు పటిష్ట చర్యలు

డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు, ప్రత్యేక ఉప కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో జిల్లాలో చేపడుతున్న చర్యలను కలెక్టర్ వివరించారు.

అన్ని రకాల ఫారంల జారీ, ఉప సంహరణ విషయంలో జాగురూకత వహిస్తూ ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బోగస్ ఓట్లను తొలగించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసుందుకు ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తున్నామని, వారి సంఖ్యను పెంచేందుకు లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు. అర్హులైన అందరికీ ఎపిక్ కార్డులను పోస్టల్ ద్వారా పంపించామని చెప్పారు. ప్రత్యేక చెక్ లిస్టు తయారు చేసి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, ఓటర్ల జాబితా రూపకల్పనపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన శిబిరాలు పెడుతున్నామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపామని చెప్పారు. వచ్చే సమావేశం నాటికి అన్ని రకాల పెండింగ్ పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

**బీఎల్వోలకు నైట్ షిఫ్టు వేసి ప్రక్రియను వేగవంతం చేయండి**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీసీ అనంతరం ఈఆర్వోల అందరితో వీసీ హాలులో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఫారంలకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ పనులను నిర్ణీత కాలంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వేగం పెంచాలని, అవసరమైతే బీఎల్వోలకు నైట్ షిఫ్టులు వేయాలని సూచించారు. బీఎల్వోలుగా వీఆర్వోలను వినియోగించుకోవచ్చని జేసీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. డూప్లికేట్, ఒకటికి మించి అధిక ఓట్లు, ఒకే డోర్ నెంబర్లో అధిక ఓట్లు తదితర అంశాల్లో వీలైనంత త్వరగా నోటీసులు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బృందాలుగా విభజించి సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అందరూ సమన్వయ కృషి చేయాలని పేర్కొన్నారు.

సమావేశాల్లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్తో పాటు డీఆర్వో కె. మోహన్ కుమార్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ వైస్- చైర్ పర్సన్గా సుంకర గిరిబాబు ఏకగ్రీవ ఎన్నిక**

ప్రతిపాదించగా, పరవాడ జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో సుంకర గిరిబాబు ను జిల్లా పరిషత్ వైస్ - చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి, కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జెడ్పీ వైస్ - చైర్ పర్సన్ సుంకర గిరిబాబుకి జెడ్పీ చైర్ పర్సన్ జె సుభద్ర , భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో పాటు పలువురు జెడ్పీటీసీలు, నేతలు అభినందనలు తెలియజేశారు.

## రైల్వే డీఆర్ఎంతో జీవీఎల్ భేటీ

నూతన రైల్వే జోన్ కు సంబందించిన వివిధ ముఖ్య విషయాల పై చర్చించడం జరిగింది.

ప్రధానంగా విశాఖ కేంద్రంగా ఆమోదించిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కు సంబంధించి రైల్వే శాఖ నుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూమికి బదులుగా జరిగిన భూ కేటాయింపులు, నూతన జోన్ భవనానికి రైల్వే బోర్డు నుండి గత వారం అనుమతి పొందిన పూర్తి స్థాయి భవన నిర్మాణ వ్యయం తదితర విషయాలపై కూలంకషంగా చర్చ జరిగింది.

ఎన్నో దశాబ్దాలుగా విశాఖపట్నం మరియు ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్ గా మారిన. విశాఖ రైల్వే జోన్ విషయంలో ఎంపీ జీవీఎల్ తన స్పీడ్ ను పెంచారు

రైల్వే బోర్డు చైర్మన్ మరియు ఇతర అధికారులతోనూ, పలుమార్లు రైల్వే శాఖ మంత్రి తోనూ ఎప్పుడు సంప్రదిస్తూ సమావేశం అవుతూ విశాఖ రైల్వే జోన్ కు కావలసిన వివిధ రకాల కేటాయింపులు తదితర విషయాల్పై వివరాలను ఎప్పటికప్పుడు అందజేస్తున్న నేపథ్యంలో గతవారం విశాఖ రైల్వే జోన్ నూతన భవన నిర్మాణాలకు గాను.106 కోట్ల రూపాయలకు ఆమోదం లభించింది.ఆ నిధులను రైల్వే బోర్డ్ భవన నిర్మాణాలకు ఏవిధంగా ఖర్చు చేస్తారనే వివరాలను జీవీఎల్ మీడియాకు తెలియచేసారు.

**రైల్వే జోన్ నిర్మాణం కోసం భూమిని ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వ జాప్యం**

ప్రతిపాదిత రైల్వే జోన్ యొక్క ప్రధాన కార్యాలయం ముడసర్లోవాలో కేటాయించబడి నదని ఎంపి జీవీఎల్ తెలియచేశారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం రైల్వేకు ఇవ్వాల్సిన 52 ఏకరాల భూమిని ఇవ్వటంలో తీవ్ర జాప్యం చేస్తోందని ఎంపి జీవీఎల్ తెలియజేసారు.

రైల్వే శాఖకు ఈ భూమి అందచేయబడిన వెంటనే మండల ప్రధాన కార్యాలయ నిర్మాణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఎంపి జీవీఎల్ తెలియచేశారు.

## చంద్రబాబు కేసులో వాదనలు పూర్తి

ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి.. చంద్రబాబు మెడికల్ రిపోర్టులలో తప్పులు ఉన్నాయని వాదించారు. మూడు 10 రూపాయలు నోట్లు ఉపయోగించి హవాలా ద్వారా స్కిల్ స్కాంలో కోట్లు చేతులు మార్చారని పేర్కొన్నారు. చిన్నప్ప అనే వ్యక్తి ద్వారా హైదరాబాద్కు ఈ మొత్తం తరలించారని కోర్టు దృష్టికి తెచ్చారు. బోస్ అనే వ్యక్తి ఫోన్ మెసేజ్ల ద్వారా ఈ విషయం వెల్లడైందన్నారు. బోస్, ఖన్వేల్కర్ మెసేజ్ల ఆధారంగా మొత్తం డబ్బు హైదరాబాద్ చేరినట్లుగా తేలిందని, సీమెన్స్ సంస్థ ఈ విషయం నిర్ధారించిందన్నారు.

అనంతరం చంద్రబాబు లాయర్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఇందులో ఆయన ఎన్నికలకు ముందు కావాలనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. బెయిల్ పై విచారణ జరుగుతున్న తరుణంలో స్కిల్ కేసు మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదని కోర్టును కోరారు. అలాగే ఈ కేసుపై 2018 నుంచి విచారణ జరుగుతున్నట్లు చెప్తున్నారని, అటువంటప్పుడు ఇప్పుడు హడావిడిగా విచారణ జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సీమెన్స్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేయకుండానే ఫోరెన్సిక్ ఆడిట్ ముగించిన విషయాన్ని కూడా కోర్టు దృష్టికి తెచ్చారు.

దీంతో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై తీర్పును రిజర్వు చేసింది. త్వరలో ఈ తీర్పు ఎప్పుడు ప్రకటిస్తుందే హైకోర్టు వెల్లడించనుంది. ఇప్పటికే చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై ఉన్నందున ఈ గడువు ముగిసేలోపు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ పై తీర్పు ప్రకటించే అవకాశం ఉంది. మధ్యంతర బెయిల్ పై ఉన్న చంద్రబాబుపై ఇతర కేసుల్లో చర్యలు తీసుకోబోమని హైకోర్టుకు సీఐడీ కూడా హామీ ఇచ్చింది.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 17-11-2023


## బ్రహ్మ ముడి

వివాహంలో "బ్రహ్మముడి" ని ఎందుకు వేస్తారు..?

మన శరీరంలో మూలాధార చక్రానికీ, స్వాధిష్టాన చక్రానికీ, మధ్యలో 'బ్రహ్మ గ్రంధి' ఉంటుంది. ఇది ప్రత్యుత్పత్తి కి సంబంధించిన రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది.

పురోహితుని రూపంలో ఉన్న సాక్షాత్తూ బ్రహ్మ దేవుడు వేసే ముడులే, బ్రహ్మ ముడులనీ, బ్రహ్మ గ్రంధులను కలపడానికి వేసే ముడులు కాబట్టి బ్రహ్మ ముడులు అని పెద్దలు చెబుతారు.

వధూవరులు ఇద్దరినీ రెండు దేహాలూ, ఒకటే ఆత్మ, ఒకటే ప్రాణంగా చేసే ప్రక్రియే, బ్రహ్మ ముడి!

కంద పిలక, తమలపాకు, వక్క, పసుపు కొమ్ము, ఖర్జూరపుకాయ, చిల్లరనాణెం కలిపి , వధూవరుల కొంగుకు కట్టి, ఇద్దరి కొంగులను కలిపి ముడి వేస్తారు.

కంద ఒకచోట పాతితే దిన దినమూ వృద్ధి చెందుతూ, ఎకరం ఎకరముల వరకూ వ్యాపిస్తూ పోతుంది. కందలాగా అనుదినమూ వారి బంధము వృద్ధి చెందుతూ, వంశవృద్ధిని చెయ్యాలని కందను కడతారు.

క్షయం లేనిది ఖర్జూరపుకాయ. దంపతుల బంధమూ, వంశమూ, క్షయం లేకుండా ఉండాలని ఖర్జూరపుకాయను కడతారు.

అందాన్ని, ఆరోగ్యాన్ని, పవిత్రతనూ, పెంపొందించే ఔషధం పసుపు. ఆయురారోగ్యములతో, పవిత్రంగా ఉండాలని పసుపుకొమ్ములను కడతారు.

ఇకపోతే, ఆకు-వక్క అనేది విడివిడిగా ఉన్నా, కలిస్తే ఎర్రగా పండుతాయి. దంపతులు ఇరువురూ ఒకటే ప్రాణం గా ఉంటూ, వారి కాపురాన్ని నూరేళ్ళ పంటగా పండించుకోవాలని ఆకు, వక్క కడతారు.

మనకు తెలిసినదే, చిల్లర నాణెం లక్ష్మీస్వరూపం. అష్టైశ్వర్యాలతో వృద్ధి చెందాలని చిల్లర నాణెం కడతారు.

ఇన్ని పరమార్ధాలు ఉన్న కంద పిలక, పసుపుకొమ్ము, ఖర్జూరపుకాయ, ఆకు, వక్క, చిల్లరనాణెం కలిపి పురోహితుడి రూపంలో ఉన్న సాక్షాత్ బ్రహ్మ దేవుడే వేదమంత్రాల నడుమ పెద్దల ఆశీర్వచనములతో ముడి వేస్తే, ఆ కాపురానికి తిరుగులేదని మన ప్రగాఢ నమ్మకం, విశ్వాసం.

## విద్యార్ధులకు నాణ్యమైన బోధన అందించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన విద్యార్ధులకు నాణ్యమైన విద్యను బోధించాలని గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్. ప్రతిభా భారతి స్పష్టం చేసారు. గిరిజన విద్యార్ధులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్ధుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థినులకు పాఠ్యాంశాలలలోని ప్రశ్నలు వేసి జవాబులు చెప్పాలని కోరారు. ముందుగా పాఠ్యాంశాలను సాధన చేసి బోధించాలని ఉపాధ్యాయులుకు సూచించారు. ఆంగ్ల బాషపై ఆసక్తి కలిగే విధంగా విద్యార్ధులకు బోధించాలని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్ధులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు.పదవ తరగతి విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్ధులు పదికి పది గ్రేడ్ మార్కులు సాధించాలని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ను సందర్శించారు. విద్యార్ధులతో ప్రాజెక్టులు చేయించాలని సూచించారు. ప్రభుత్వ నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్ధుల ఆరోగ్యంపై ప్రత్యే క శ్రద్ధ పెట్టాలని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్ధులపై తగిన శ్రద్ధ పెట్టి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. పది విద్యార్ధులకు అందిస్తున్న ప్రత్యేక బోధనపై ఆరా తీసారు. ప్రతీ విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగ చేసుకుని బాగా చదువుకోవాలని విద్యార్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్. రజని తదతరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డును పరిశీలిస్తున్న పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో తారా మసీదు నుండి మంగాపురం కాలనీ వరకు జీవీఎంసీ సిసి రోడ్డు ను సాంక్షన్ చేయడం జరిగింది. సిసి రోడ్ వర్క్ ను పరిశీలిస్తున్న పీతల గోవింద్ 22వ అధ్యక్షులు & డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్..

## సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజాప్రతినిధులతో ఈ నెల 20న చేపట్టనున్న సామాజిక న్యాయభేరి బస్సు యాత్రను విజయంతం చేయాలని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పిలుపునిచ్చారు.నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కౌన్సిలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గములో బస్సు యాత్ర విజయవంతం అవుతుందని మంత్రులందరికి దృఢ విశ్వాసం ఉన్నందున యలమంచిలి నుంచి యువకులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీగా బస్సు ముందు అచ్యుతాపురం వరకు వచ్చి అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని యాత్రను,బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్యదొర, ఎంపీపీ గోవింద్,మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా, సచివాలయ కన్వీనర్ కర్రి శివ,కౌన్సిలర్లు,కో-అప్షన్ సభ్యులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల కొత్తవలస రోడ్డుకు ఏడు కోట్లు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** మాడుగుల నుంచి కొత్తవలస వరకు రోడ్డు నిర్మాణానికి ఏడు కోట్ల 40 లక్షలు రూపాయలు మంజూర య్యాయని మండల వైసిపి అధ్యక్షుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టివి రాజారామ్ గురువారం సాయంత్రం చెప్పారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక కృషి మూలంగా ఈ నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఏడున్నర కిలోమీటర్ల మేర మాడుగుల దేవి గుడి నుంచి సాగరం కాలనీ డీ గుడివాడ మీదుగా కొత్తవలస వరకు రోడ్డు మధ్యలో బ్రిడ్జి నిర్మిస్తారన్నారు.

## డ్రాయింగ్ పోటీలలో కొత్తపేట విద్యార్ధులకు బంగారు పతకాలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఇటీవలే చోడవరంలో చిత్రకళాకారుడు బి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్న యలమంచిలి కొత్తపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన 56 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 8 మంది గోల్డ్ మెడల్స్,20మంది మెరిట్ సర్టిఫికెట్ లు సాధించినట్లు పాఠశాల డ్రాయింగ్ టీచర్ సి.హెచ్.రాజేశ్వరి గురువారం తెలియజేశారు.వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటరమణ మెడల్స్ ను,మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు.అనంతరం చిత్రలేఖనంలో అత్యుత్తమ శిక్షణనిచ్చిన ఉపాధ్యాయురాలు రాజేశ్వరిను అభినందిస్తూ చిత్రకళానిలయం వారి మెమెంటో,ప్రశంశాపత్రం ఇచ్చి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించాలి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** గ్రంథాలయ ఉద్యమ కారులను స్మరించుకోవాలని గ్రంథాలయాధికారి ఆర్. కృష్ణారావు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుచ్చయ్యపేట శాఖా గ్రంధాలయంలో గురువారం అయ్యంకి వెంకటరమణయ్య, కొమర్రాజు లక్ష్మణరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలు కొనియాడారు. చిత్రలేఖనం, పద్యాల పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగ ల సమస్యల పరిష్కరించుకుంటే పోరాటం తప్పదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు బ్యాంక్స్ లో ఖాళీగా ఉన్న క్లెరికల్ రిక్రూట్ మెంట్ జరపాలని మరియు బ్యాంక్స్ లో అనుసరిస్తున్న ఔట్ సోర్సింగ్ కి వ్యతిరేకంగా ఈ రోజు విశాఖపట్నం జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్వర్యంలో సీతమ్మధార. యూనియన్ బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమాము జరిగింది.

ఈసందర్భంగాసంఘం కార్యదర్శి ఆర్ వసంత రావు మాట్లాడుతూ అన్నీ బ్యాంక్స్ లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని మరియు బ్యాంక్స్ లో అనుసరిస్తున్న ఔట్ సోర్సింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసన చేస్తున్నాము.

దీనికి కేంద్ర ప్రభుత్వము స్పందించకపోతే డిసెంబర్ మొదటి వారంలో విడతల వారీగా బ్యాంక్స్ సమ్మె తరువాత ఫిబ్రవరి 2024 లో దేశవ్యాప్త సమ్మె చేయడానికి కూడా సిద్దముగా ఉన్నాం అని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను బొలోపేతను కృషి చేస్తున్న బ్యాంకింగ్ సెక్టార్ని నిర్వీర్యం చేయడం ద్వారా ప్రైవేట్ సెక్టార్లో బ్యాంకులు ను ప్రోత్సహిస్తున్నారని ఒకవైపు బ్యాంకింగ్ సెక్టార్ లో ఉన్న ఉద్యోగులను పరిపాలన పెరుగుతున్నప్పటికీ నూతన రిక్రూట్మెంట్ చేయకుండా కాలియా పని చేస్తున్నారనిఅన్నారు

బ్యాంకు ఉద్యోగులు చేసిన న్యాయమని పోరాటానికి సంపూర్ణ సహకారం అందుతూ ఉంటుందని తెలియజేశారు

ఈ నిరశన కార్యక్రమములో సంఘము నాయకులు మహేంద్రా, కమలాకర్, రమేష్, శ్రీనివాస్ కుమార్, అడారి శ్రీను, ఈశ్వర్ మరియు దాదాపు 150 మంది బ్యాంక్ ఉద్యోగుల పాల్గొన్నారు.

## ఆధునీకరణతో అందుబాటులో జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో బీచ్ రోడ్ నందు ఉన్న జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అంతర్జాతీయ ప్రమాణాలుతో రేసింగ్ పూల్, డైవింగ్ పూల్, బేబీ పూల్ ను అత్యంత సుందరీకరణతో ఆధునీకరించి క్రీడాకారులకు, ప్రజలకు జివిఎంసి అందుబాటులో ఉంచడమైనదని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణలో లోపాలు ఉన్నందున భారీ మరమ్మతులకు గురైన కారణంగా అనేక సంవత్సరాలుగా మూతపడి యున్నదని కమీషనర్ తెలిపారు.

ప్రస్తుతం జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పూర్తిగా భారీ మరమ్మతులు చేపట్టి అంతర్జాతీయ స్థాయికి తగినట్లుగా పెద్దలకు, పిల్లలకు, స్విమ్మింగ్ క్రీడా పోటీలకు అనుగుణంగా ఆధునీకరించి సుందరీకరణతో తీర్చిదిద్దడమైనదని అన్నారు. గతంలో ఈ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణ సరిగా చేపట్టలేనందున, ఇకపై అటువంటి లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా సాంకేతిక పరమైన విధి విధానాలతో నిర్వహించుట కొరకు టెండర్ ప్రక్రియ ద్వారా 3 సంవత్సరముల కాల పరిమితికి అనుభవం కలిగిన ఏజెన్సీ వారికి అప్పగించడం జరిగినదని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సుందరీకరణతో ఆదునీకరించిన జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రజలకు, ముఖ్యంగా క్రీడాకారులకు ప్రొఫెషనల్ గా అందుబాటులో ఉంచుటకై టెండర్ ప్రక్రియ ద్వారా ఏజెన్సీ కి బాధ్యతలు అప్పగించడం జరిగినదని అన్నారు. సదరు ఏజెన్సీ వారే దీని నిర్వహణకు అవసరమగు సిబ్బంది, సెక్యూరిటీ గార్డ్ లు, సాంకేతిక సిబ్బంది, స్విమ్మింగ్ కోచ్ జీతాల ఖర్చులను, విద్యుత్, నీటి చార్జీలను వారే భరించవలసియున్నదన్నారు. ప్రజల నుండి అధిక ఫీజులను వసూలు చేయకూడదని నిబంధనలతో నిర్ణయిస్తూ, ప్రొఫెషనల్ గా మెరుగైన నిర్వహణ కొరకు ఈ టెండర్ ను ఏజెన్సీ వారికి అప్పగించడ మైనదన్నారు. అంతే కాకుండా అందరికి అందుబాటులో ఉండే విధంగా నామమాత్రపు ఫీజులను అనగా పెద్దలకు ఒక్కరికి ఒక్క నెలకు రూ.750/- (అనగా రోజుకు రూ.25/-) మరియు పిల్లలకు ఒక్కరికి ఒక్క నెలకు రూ.500/- (అనగా రోజుకు రూ.16.66 పైసలు) మాత్రమే జివిఎంసి వారు నిర్ణయించి ఉదయం 6:00 గంటల నుండి 10:00 గంటల (4 గంటలు) వరకు మరియు సాయంత్రం 4:00 గంటల నుండి 8:00 గంటల (4 గంటలు) అనగా రోజుకు 8 గంటలు సమయమును ప్రజల కొరకు కేటాయిస్తూ, అలాగే వసూలు చేసే ఫీజు లను 8 గంటల కాలానికి ఎల్లప్పుడు పరిమితం చేస్తూ జివిఎంసి నిర్ణయించడమైనదని కమీషనర్ తెలిపారు.

ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు పరిశు భ్రతను పాటించవలసినదిగా కమీషనర్ కోరారు.




# ఈ నెల 27 నుంచి కులగణన



**విజయనగరం:** వివిధ సామాజిక వర్గాల జనాభాను తెలుసుకొనే లక్ష్యంతో ఈనెల 27 నుంచి జిల్లాలో వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కులగణన సర్వే జరుగుతుందని, దీనికి యంత్రాంగం సిద్ధం కావాలని ఆదేశించారు. కుల గణన-2023పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రజల సామాజిక స్థితిగతులను తెలుసుకోవడం కోసం కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను రూపొందించడానికి, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఈ సర్వే వివరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. బలహీన, వెనుకబడిన వర్గాల వారికి మరింత మేలు జరుగుతుందని చెప్పారు. కులగణన గురించి ముందుగానే వలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి, అపోహలను తొలగించాలని సూచించారు. సర్వేలో కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలనే నమోదు చేయాలని, వాటికి సంబంధించిన ధృవప్రతాలను అడగనవసరం లేదని స్పష్టం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్నవారికి, ఎవరి కులం వారికే నమోదు చేయాలన్నారు. ఎవరైనా కులం పేరు చెప్పడానికి ఇష్టపడకపోతే, వారిని బలవంతం చేయవద్దని, ఇది స్వచ్ఛందమేనని స్పష్టం చేశారు. సేకరించిన సమాచారం ప్రభుత్వం వద్ద భద్రంగా ఉంటుందని, దీనిని ఏ ప్రయివేటు సంస్థకు, వ్యక్తులకు వెల్లడించడం జరగదని చెప్పారు.

కుల గణనలో భాగంగా నవంబర్ 27 నుండి వారం రోజుల పాటు మొబైల్ యాప్ ద్వారా డోర్ టూ డోర్ సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, ప్లానింగ్, సంక్షేమ శాఖల నుండి ఎంపిక చేసిన సూపర్‌వైజర్ లు ఈ సర్వేను పర్యవేక్షిస్తారన్నారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి కులగణన చేస్తారని తెలిపారు. ముందుగానే వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కులగణన గురించి వివరించాలని సూచించారు. మండల స్థాయిలో తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఇఓపిఆర్‌డిలు, మండల ప్రత్యేకాధికారులు ఈ సర్వేని పర్యవేక్షిస్తారని తెలిపారు. వివరాలను నమోదు చేయడం కోసం ప్రత్యేక యాప్ త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. కులగణన కోసం గ్రామ, మండల స్థాయి తోపాటు, జిల్లా స్థాయిలోకూడా ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ కుల సంఘాలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాలను పిలిచి కులగణన గురించి వివరించాలని సూచించారు. ప్రతీ వ్యక్తి వివరాలు నమోదు చేసినప్పుడు వారి ఇకెవైసి తప్పనిసరిగా చేస్తారని. వయసు 8 సంవత్సరాల లోపు ఉన్న వారికి ఇకెవైసి తప్పనిసరి కాదని తెలిపారు. ప్రతీ కుటుంబానికి సర్వే పూర్తి చేసిన తర్వాత సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్ బయోమెట్రిక్ వేసి వివరాలను సబ్‌మిట్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, సిపిఓ పి.బాలాజీ, డిపిఓ నిర్మలాదేవి, ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తాశిల్దార్లు పాల్గొన్నారు.

**సర్వేలో సేకరించే వివరాలు : -**

కుటుంబం అందుబాటులో ఉన్నారా / మరణించారా / శాశ్వతంగా వలస వెళ్లారా.

జిల్లా, జిల్లా కోడ్,మండలం/ మున్సిపాలిటీ, గ్రామం, పంచాయతీ మరియు పంచాయతీ కోడ్ , వార్డు నెంబర్, ఇంటి నెంబర్.

కుటుంబ పెద్ద పేరు, ఆధార్ నెంబర్, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబ సభ్యుని పేరు మరియు కుటుంబ పెద్ద తో గల సంబంధం, రేషన్ కార్డు నెంబర్.

కుటుంబం నివాసం ఉంటున్న ఇల్లు ( కచ్చా ఇళ్లు, శ్లాబ్ ఇళ్లు, డ్యుప్లెక్స్ ఇళ్లు, భవనం)

ప్రస్తుతం ఉన్న చిరునామా

మరుగుదొడ్డి సౌకర్యం ఉందా లేదా?

మంచి నీరు / త్రాగు నీరు సదుపాయం ఉందా? (వీధి కుళాయి, బోర్‌వెల్, పబ్లిక్ బోర్ వెల్, సొంత కుళాయి)

పశు సంపద ఏమైనా కలిగి ఉన్నారా? ( ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు మొదలగు )

వంట సాధనం ( ఎల్‌పిజి గ్యాస్, కిరోసిన్, కట్టెలు)

**కుటుంబ సభ్యుల వివరాలు :-**

కుటుంబ సభ్యుని పేరు, తండ్రి పేరు, జెండర్, పుట్టిన తేది, వైవాహిక స్థితి, కులం, ఉప కులం, మతం, విద్యార్హత, ప్రస్తుతం చేస్తున్న వృత్తి.

వ్యవసాయ భూమి వివరాలు :

నివాస స్థలం వివరాలు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమై న అనకాపల్లి పట్టణంలో ఏపీజేయు (ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూ నియన్)ఆధ్వర్యంలో పత్రికా దినోత్సవ వే డుకలు ఘనం గా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ మద్దాల కృష్ణా రావు, మాదేటి కన్న అప్పారా వు కేక్ కట్ చేసి తోటి విలేకరులకు తినిపించారు. అనంతరం పత్రికా స్వేచ్ఛ పత్రిక యొక్క ఆవశ్యక గురించి వివరించారు. పత్రికలు ప్రభుత్వా నికి ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తుందని ఏపీజే యూ జిల్లా అధ్యక్షులు పీలా మురళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిషన్ల, ఇళ్ల పట్టాల విషయంలో నిబంధనలు సడలించి పాత్రికేయులందరికి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్న లిస్ట్ మద్దాల కృష్ణారావును ఘనంగా దుస్సాలు వ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత కృష్ణారావు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోరికలను ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి మజ్జి గణే ష్, సూర్యం జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చవితి విశిష్టత



దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ అంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు. మన పురాణాలలో నాగుల చవితి గురుంచి ఎన్నో గాథలు ఉన్నాయి. దేశమంతట పలు దేవాలయల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగుల చవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం.ఈ మానవ శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటూ ఉంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను ' వెన్నుబాము' అని అంటారు. అందు కుండలినీశక్తి మూలాధారచక్రంలో "పాము" ఆకారమువలెనే వుంటుందని "యోగశాస్త్రం" చెబుతోంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ! కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో ' సత్వగుణ' సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు ' నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విషసర్పపుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివశించే ' శ్రీమహావిష్ణువు"కు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే ... ఈ నాగుపాము పుట్టలో పాలు పోయడంలో గల అంతర్యమని చెప్తారు.

దీనినే జ్యోతిష్య పరంగా చూస్తే! కుజ, రాహు దోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారు, ఈ కార్తీకమాసంలో వచ్చే షష్టీ, చతుర్ధశిలలో మంగళవారము నాడుగాని, చతుర్దశి బుధవారం కలసివచ్చే రోజుకాని దినమంతా ఉపవాసము ఉండి ఈ దిగువ మంత్రాన్ని స్మరిస్తూ!

పాహి పాహి సర్పరూప నాగదేవ దయామయ
సత్సంతాన సంపత్తిం దేహిమే శంకర ప్రియ!
అనంతాది మహానాగ రూపాయ వరదాయచ
తుభ్యం నమామి భుజగేంద్ర సౌభాగ్యం దేహిమే సదా !

అలా! ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజచేసి చలిమిడి, చిమ్మిలి, అరటిపళ్ళు మున్నగునవి నివేదన చేస్తారు. ఆ సందర్భంగా పుట్టవద్ద 'దీపావళి నాటి మిగిలిన మతాబులు, కాకరపువ్వొత్తులు టపాసులు చిన్నారులు ఎంతో సంతోషంగా కూడా కాలుస్తారు. ఇలా స్త్రీలు ఆరాధిస్తే శుభప్రదమైన సుఖసంతానము అదే కన్నె పిల్లలు ఆరాధిస్తే! మంచి భర్త లభించునని పలువురి విశ్వాసము. ఈ విధమైన నాగుల ఆరాధన ఈనాటిదికాదు. యుగాలనాటిది. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయుట అనేది లక్షల శరత్తులనాడే ఉన్నట్లు మన పురాణాలలో ఎన్నో గాధలు కానవస్తున్నాయి.

దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ "నాగులచవితి" నాడు నాగేంద్రుని శివభావముతో అర్చిస్తే సర్వరోగాలు పటాపంచలై సౌభాగ్యవంతులవుతారని ఋషివచనం. నాగేంద్రా! మేము మా వంశములోవారము నిన్ను ఆరాధిస్తున్నాము. పొరపాటున"తోకతొక్కితే తొలగిపో. నడుంతొక్కితే నా వాడనుకో! పడగ త్రొక్కితే కస్సుబుస్సుమని మమ్ములను భయపెట్టకు తండ్రీ! అంటూ పుట్టకు ప్రదక్షిణ నమస్కరాలు చేయాలని పెద్దలు చెప్తూ ఉంటారు. నూకని పుట్ట చుట్టూ నూకలు నువ్వు తీసుకుని మూకలు మాకివ్వు తండ్రీ అని చల్లి పుట్టమన్ను చెవులకి పెట్టుకుంటాము. మనకి పంట సరిగ్గా పండి మన పొట్ట నిండటానికి ఎంతో సహాయపడే ఈ పాముల్ని ఈ ఒక్కరోజన్నా మనసారా తలుచుకుని వాటి ఆకలి దప్పికలు తీర్చడమే ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

నాగులచవితిరోజున ఈ క్రింది శ్లోకాన్ని పఠిస్తే కలిదోష నివారణ అవుతుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

"కర్కోటకస్య నాగస్య దయయంత్యా నలస్య చ !!
ఋతుపర్ణస్య రాజర్షే : కీర్తనం కలినాశనమ్!!

ఈ సర్పారాధనకు తామరపూలు, కర్పూరంపూలు, లడ్డు మున్నగునవి ప్రీతికరమని చెప్తారు. సర్పారాధనచేసే వారి వంశం 'తామరతంపరంగా' వర్ధిల్లు తుందని భవిష్య పురాణం చెప్తోంది. మన భారతీయుల ఇళ్లల్లో ఇలవేల్పు సుబ్రహ్మణేశ్వరుడే! ఆయన అందరికీ ఆరాధ్య దైవంకాబట్టి వారి పేరును చాలామంది నాగరాజు, ఫణి, సుబ్బారావు వగైరా పేర్లు పెట్టుకుంటూ ఉంటారు.

తలనుండు విషము ఫణికిని, వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్

తలతోకయనక యుండు ఖలునకు నిలువెల్ల విషము గదరాసుమతీ!

అని చెప్పినట్లు...అలా మనచుట్టూ మానవరూపంలో ఉండే మానవులు సర్పజాతి మనసుకంటే నికృష్టమైన (అంటే! అవి మనంవాటి జోలికి వెళితేనే ప్రమాదకరమవుతాయి.), వాటికంటే భయంకరమైన మానవ సర్పాలు మనచుట్టూ తిరుగుతున్నా గమనించలేక పోతున్నాం! అని గ్రహించుకోవలసి ఉంది. నాగర్కోయిల అనే ఊరిలో నాగుపాము విగ్రహం ఉందిట! దాని సమీపంలో 6నెలలు తెల్లని ఇసుక, 6నెలలు నల్లని ఇసుక భూమిలో నుండి ఉబికి పైకివస్తుందని భక్తులు చెప్తూ ఉంటారు. నాగుపాము కుబుసానికి కూడా మంచి ఆయుర్వేద గుణాలు ఉన్నాయని, గరళాన్ని ఆయుర్వేద మందులలో తగుమోతాదులలో ఉపయోగిస్తారని ఆయుర్వేదశాస్త్రం చెబుతుంది.

**యోగీశ్వరో మహాశయనా కార్తికేయోగ్ని నందనః !!**
**స్కందః కుమారః సేనాని స్వామీ శంకర సంభవః !!**
**గాంగేయ స్థామ చూడశ్చ బ్రహ్మచారి షికిధ్వజః !**
**తారకారి ఉమాపుత్ర క్రౌంచారీశ్చ షడాననః !!**
**శబ్ద బ్రహ్మ సముద్రశ్చ సిద్ధః సారస్వతౌ గుహః !**
**సనత్ కుమారౌ భగవాన్ భోగ మోక్ష ఫలప్రదః !!**
**సర జన్మ గణాధీశా పూర్వజో ముక్తి మార్గకృత్ !**
**సర్వాగమ ప్రణీతాచ వాంచితార్థ ప్రదర్శినః !!**
**అష్ట వింశతి నామాని మదీయానీతి యః పఠేత్ !**
**ప్రత్యూషే శ్రద్ధయా యుక్తో మూకో వాచ పతిర్భవేత్ !!**
**మహామంత్ర మయానీతి మామనామాను కీర్తనం !**
**మహా ప్రజ్ఞా మవాప్నోతి నాత్ర కార్య విచారణా !!**

వృశ్చిక రాశిలో వచ్చే జ్యేష్ఠ నక్షత్రాన్ని సర్ప నక్షత్రం అంటారు. ఈ నక్షత్రంలో సూర్యుడు సరిగ్గా కార్తీక శుద్ధ చవితి నాడు ప్రవేశిస్తాడు. ఇలా ప్రవేశించిన రోజుని నాగుల చవితి అంటారు. పాములు అనేవి మనకి పరోక్షంగా చాలా మేలు చేస్తాయి. భూమి అంతర్భాగాలలో ఉంటూ భూమిని నాశనం చేసే క్రిముల్ని, పురుగుల్ని తినేసి మన భూసారాన్ని కాపాడుతూ నీటి వనరుల కింద ఉపయోగపడతాయి. అటువంటి పాముల్ని ఈ రోజున కొలిచి మనకి తిండికి, ఆరోగ్యానికి, సంతానానికి, ఏ రకమయినటువంటి ఇబ్బందులు కలగకుండా కాపాడమని ఈ రోజున ప్రత్యేక పూజలు చేస్తాము. మన భారతీయుల చాల ఇళ్ళల్లో ఇలవేల్పు " సుబ్రహ్మణేశ్వరుడే ఆరాధ్య దైవంగా పూజిస్తారు కాబట్టి వారి పేరును చాల మంది నాగరాజు, ఫణి, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు వగైరా పేర్లు పెట్టుకుంటూ ఉంటారు.

వ్రతం ఆచరించే పద్ధతి / పూజ చేయు విధానము : దైవారాధన ఒక నమ్మకము ... ఏనాడూ నమ్మకము మూఢనమ్మకము కాకూడదు !. మూఢనమ్మకాలు జీవితంలో అనర్థాలకు దారితీయును . నమ్మకము ... మనశ్శాంతిని, మనోబలాన్ని ఇస్తుంది. నాగులచవితి రోజున ఉదయాన్నే లేచి తలంటు పోసుకొని ఇంట్లో దేవుని వద్ద దీపారాధన చేయాలి. ... , ఎరుపు రంగు దుస్తులు ధరించాలి. తర్వాత పూజామందిరము, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు, పూజామందిరాన్ని ముగ్గులతో అలంకరించుకోవాలి. పూజామందిరంలో కలశమును ఏర్పాటు చేసి దానిపై ఎరుపు వస్త్రాన్ని పరుచుకోవాలి. నాగేంద్రస్వామి (పాముపడగ) ప్రతిమనుగానీ, లేదా ఫోటోనుగానీ పూజకు ఉపయోగించాలి. పూజకు మందారపూల, ఎర్రటి పువ్వులు, కనకాంబరములు.. నైవేద్యమునకు చిన్నచిన్న ఉండ్రాళ్ళు, వడపప్పు, అరటిపండ్లు, చలిమిడిలను సిద్ధం చేసుకోవాలి. ఉదయం 9 గంటలలోపు పూజను పూర్తి చేయాలి. పూజకు ముందు నాగేంద్ర అష్టోత్తరము, నాగేంద్ర స్తోత్రము, నాగస్తుతిః, నాగేంద్ర సహస్రనామములను పఠించడం ద్వారా సకలసంతోషాలు ప్రాప్తిస్తాయని విశ్వాసం. స్తోత్రములు పఠించేందుకు వీలుకాని పక్షములో "ఓం నాగేంద్రస్వామినే నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

దీపారాధనకు నువ్వులనూనెను వాడాలి. 7 దూదివత్తులు, ఆవునేతితో సిద్ధం చేసుకున్న దీపముతో హారతినిచ్చి నైవేద్యమును సమర్పించుకోవాలి. పూజ ముగిశాక నాగేంద్ర స్వామి నిత్యపూజ అనే పుస్తకమును తాంబూలముతో చేర్చి ముత్తైదువులకు అందజేయాలి. తరువాత దగ్గరలో ఉన్న పుట్టవద్దకు పోయి దీపం వెలిగించి పుట్టలో పాలుపోసి పూజ చేయాలి. పూజ అయిన తరువాత నైవేద్యం పెట్టి ఆ రోజు పగలంతా ఉపవాసం ఉండి రాత్రికి భోజనం చేయాలి. ఇది వ్రతం ఆచరించే పద్ధతి. నాగుల చవితి రోజున నాగదేవతలకు పంచామృతములతో అభిషేకం చేయిస్తే సర్వం సిద్ధిస్తుందని నమ్మకం. అలాగే.. దేవాలయాల్లో నాగేంద్ర అష్టోత్తర పూజ, నాగేంద్ర సహస్రనామపూజలు చేయించడం శుభదాయకం. ఇంకా మోపిదేవి ఆలయం, నాగేంద్రస్వామి పుట్టలను నాగుల చవితి రోజున సందర్శించేవారికి అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని పురోహితులు అంటున్నారు. చెవిబాధలు, కంటిబాధలు ఉన్నవాళ్లకు చవితి ఉపవాసం మంచిది. నాగవస్త్రాలు పుట్టమీద పెట్టి తీసి ధరిస్తే మనోరథాలు తీరుతాయి.బాలబాలికలు దీపావళి రాత్రి నాగదివ్వెలను వెలిగించే చవితిని స్మరించి ఆహ్వానిస్తారు. దీపావళి పండుగ వెళ్లిన నాలుగోనాడు మనకు నాగులచవితి వస్తుంది.

సంతానానికి సర్ప పూజకు గల సంబంధాన్ని తెలపడానికి బ్రహ్మ పురాణంలో ఒక కథ ఉంది.

శూరసేనుడు చంద్రవంశపు రాజు. శూరసేనుడు అతని భార్య సంతానం కోసం చాలా రోజులు తపస్సు చేశారు. చివరికి వారికి ఒక సర్పం పుట్టింది. ఆ సర్పాన్నే వీరు పెంచుతూ వచ్చారు. కొన్నాళ్లకు ఆ సర్పం మనుషుల భాషలో మాట్లా డింది. ఆ పాము తనకు ఉపనయనం చేయమని కోరింది. రాజు అలాగే చేశాడు. కొన్నాళ్లకు ఆ పాము తనకు పెళ్లి చేయమని కోరింది. ఖడ్గాన్ని పంపి ఒక రాకుమార్తెతో పెళ్లిచేసి రప్పించారు. ఆమె అత్తింటికి వచ్చి తన మగడు ఒక పాము అని తెలుసుకుంది. ఆమె ఏమాత్రం భయపడక ఆ పాముతో కలసిమెలసి ఉంటూ ఉండేది. నన్ను చూసి నీవు ఎందుకు భయపడవు అని పాము ఆమెను అడిగింది. భర్త ఎట్టివాడైనా స్త్రీకి దైవసమానుడు. దైవాన్ని చూసి భయపడడం దేనికి అని సమాధానం చెప్పింది. అప్పుడు ఆ పాము శివుని శాపం వల్ల ఇలా అయ్యానని చెప్పి ఆమెతో కలిసి చవితి వ్రతం ఆచరించి గౌతమినదిలో స్నానం చేసి శివుని సన్నిధిలో శాపవిమోచనం పొందాడు.

"చలిప్రవేశించు నాగులచవితి నాడు మెరయు వేసవి రథసప్తమీ దివసమున అచ్చసీతు ప్రవేశించు పెరిగి మార్గశిర పౌష మాసాల మధ్య వేళ" అని శివరాత్రి మాహాత్మ్యంలో శ్రీనాథుడు పేర్కొన్నాడు. చలికాలం ఆరంభమయ్యే కార్తీకమాసంలో చవితినాడు నాగపూజ చేయడం ఆంధ్రదేశంలో ప్రాచీనకాలం నుంచీ వస్తున్న సంప్రదాయం.

భవిష్యపురాణం 'నాగదష్టవ్రతం' గురించి చెబుతోంది.

"నాగదష్టో నరో రాజన్ ప్రాప్యమృత్యుం ప్రజత్యథః అధోగత్వా భవేత్సర్పో నిర్విషో నాత్ర సంశయః"-

"రాజా! పాముకాటు పొందిన నరుడు మరణించిన పిదప పాతాళ లోకానికి పోయి విషరహితుడై సర్పజన్మ పొందుతా"డని సుమంతుడు చెప్పగా శతానీకుడు పాముకరచినవాని కుటుంబీకులు అతని మోక్షప్రాప్తికి ఏమి చేయాలని ప్రశ్నిస్తే నాగపూజను వివరించినట్లు కథ. కొన్నిచోట్ల నాగపంచమి ప్రాచుర్యం పొందితే, కొన్ని ప్రాంతాల ప్రజలు కార్తీక చతుర్థినాడు నాగపూజ చేయడం పరిపాటి. స్కందపురాణంలో దీనిని 'శాంతి వ్రతం' అన్నారు.

హైందవ సంప్రదాయంలోనే గాక జైన బౌద్ధధర్మాల్లోను నాగారాధనకు ప్రాముఖ్యం ఉంది. అమరావతీ స్తూపంలో ఫణీంద్రుడు పడగవిప్పిన చిత్రాలు ఉన్నాయి. దుర్గాదేవి పరివారంలో ఒక సర్పం కూడా ఉంది. శివుడు నాగభూషణుడు, అతని వింటినారి వాసుకి. శ్రీమహావిష్ణువు మేను వాల్చింది నాగతల్పం పైనే. వినాయకునికి సర్పం ఆభరణం, యజ్ఞోపవీతం కూడా. కుమారస్వామి వాహనమైన మయూరం కాళ్లకు సర్పాలు చుట్టుకొని ఉంటాయి. ఆంధ్రదేశం దాదాపు 2500 సంవత్సరాల క్రితం నాగరాజుల ఏలుబడిలో ఉన్నట్లు, వారివల్లనే ఈ దేశానికి నాగభూమి అని పేరు ఏర్పడిందని బౌద్ధగాథలు వెల్లడిస్తున్నాయి. సర్పం జాతీయచిహ్నంగా గల ప్రాచీన తెగ నాగులని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. ఆంధ్రదేశంలో నాగపూజ పరంపరాగతంగా వస్తోంది. శాతవాహనుల నాటి బౌద్ధాచార్యుడు నాగార్జునుని పేరులో నాగశబ్దం ఉంది. నాగవరం, నాగపట్నం, నాగులపాడు మొదల్కైన గ్రామనామాలుబీ నాగయ్య, నాగమ్మ వంటి వ్యక్తి నామాలు నాగులేరు, నాగరం, నాగుల చీర మొదలలైన విశేషనామాలు తెలుగునాట ప్రసిద్ధం. అమరావతి స్తూపంలో నాగబు శాసనస్థమైన తొలి తెలుగు మాటగా వేటూరి ప్రభాకరశాస్త్రి గుర్తించారు. మహావిష్ణువు చాతుర్మాస్యానంతరం నిద్రలేచే ఉత్థానేకాదశికి ఈ నాగులచవితి దగ్గరగా ఉన్నందున కార్తీక శు ద్ధ చవితి నాడే నాగపూజ ఆంధ్రుల ఆచారం. ఆనాడు జ్యోతిర్మండలంలో అనంత శయనాకృతి కనిపిస్తుందని చెబుతారు.

నాగుల చవితికి మిగతా పండుగాల్లాగా ఇళ్ళకు సున్నాలు అవీ పూయకూడదు. ఇళ్ళల్లో కానీ, పొలాల్లో కానీ కన్నాలు ఉంటే పూడ్చాకూడదు. ఇల్లు తుడిచాక ముగ్గుపిండితో ముగ్గు పెట్టకూడదు. సుద్దముక్కలు లేకపోతే చాక్ పీస్ లతో ముగ్గు పెట్టాలి. అన్ని గుమ్మాలకీ, తలుపులకీ ఆస్తిక అని వ్రాయాలి. ఆస్తికుడు ఎవరంటే .... అర్జునుని కొడుకు అభిమన్యుడు. అభిమన్యుడు యుద్ధంలో మరణించినప్పుడు అతని భార్య ఉత్తర గర్భవతి. అభిమన్యుని కుమారుడు పరీక్షిత్తు. పరీక్షిత్తు కుమారుడు జనమేజయుడు. అనాలోచితంగా చేసిన పాప ఫలితంగా, శాపఫలితంగా పరీక్షిత్తు పాముకాటు వలన మరణిస్తాడు. తండ్రి మరణానికి ప్రతీకారంగా జనమేజయుడు పాముజాతిని మట్టుపెట్టాలని సర్పయాగాన్ని నిర్వహిస్తాడు. యాగం మధ్యలో సర్పజాతిని రక్షించటానికి ఆస్తికుడు వచ్చి తన మాటల చాతుర్యంతో జనమేజయున్ని ఒప్పించి సర్పయాగాన్ని ఆపి జగత్కళ్యాణ కారకుడు అవుతాడు. అందుకే నాగులచవితి రోజు ప్రతి వాకిలి దగ్గరా ఆస్తీక అని వ్రాసి సర్పజాతిని కాపాడినవాడిని తలచుకోవడం జరుగుతుంది.

పాముల ఉపయోగాలు : ప్రతి జీవి ఇంకొక జీవికి ఏదోవిధం గా ఉపయోగపడుతూ ఉంటుంది . దీనినే సమన్వయ సహకారము అంటాము . అన్ని జీవుల మాదిరిగానే పాములూ ' జీవపరిణామ క్రమము లో భాగం గానే ఉద్భవించాయి అని అనడంలో సందేహము లేదు నాగుపాము కుబుసానికి కూడా మంచి ఆయుర్వేద గుణాలు ఉన్నాయని, గరళాన్ని ఆయుర్వేద మందులలో తగుమోతాదులతో ఉపయోగిస్తారని ఆయుర్వేదశాస్త్రం చెబుతోంది. నాగులచవితి రోజున ఉపవాసం ఉండి పాముపుట్టను పూజించాలి. పుట్టలో ఆవుపాలు పోయాలి. పుట్టను పూజించే అవకాశం లేనప్పుడు నాగవిగ్రహాన్ని పాలతో అభిషేకించాలి. సాధారణంగా ప్రతిచోట ఆలయాలలోనూ, రావి, వేప చెట్ల క్రిందా ఈ నాగవిగ్రహాలు / నాగబంధం ఉంటుంది.

ఒక విషయం గుర్తుంచుకోండి. పాములు సరీసృపాలు కనుక పాలు త్రాగవు. అలా అని అన్ని పాములు పాలు త్రాగవని కాదు, దేవతసర్పాలు మాత్రమే పాలు త్రాగుతాయి. మాములు పాములు పాలు త్రాగితే అరగక కక్కేస్తాయి, మరణిస్తాయి కూడా. దేవత సర్పాలు ఎక్కడపడితే అక్కడ ఉండవు. మనిషి కంటికి కనిపించవు, అంటే మానవ కదలికలను లేని మహారణ్యాలలో మాత్రమే ఉంటాయి. అందువల్ల పుట్టలో పాక్యేట్ల కొద్ది పాలు పోయకండి. నాగజాతిని తలుచుకుని నాగదేవతకు నైవేద్యంగా ఒకటి, రెండు చెంచాల పాలు మాత్రమే పుట్టలో పోసి మిగితావి ప్రసాదంగా స్వీకరించడం మంచిది. నాగదేవత పూజలో పసుపుకుంకుమలను పుట్ట దగ్గర వాడవద్దు. పసుపు అంటే పాములకు అలర్జీ. పసుపు వాటి శరీరానికి అంటుకోవడం వలన కూడా అవి మరణించే అవకాశం ఉంటుంది. పండుగ పూట పాపం చేయకండి. పసుపుకుంకుమలను పుట్టదగ్గరవాడకండి.

పుట్ట దగ్గర / నాగబంధం దగ్గర పూజించాకా, ఇంటి గడప దగ్గర కూడా పాలుపోయాలి. ప్రతి ఇంటి గుమ్మం దగ్గర నాగరాజు కొలువుండి ఇంటిని రక్షిస్తుంటాడు. కనుక ఇంటి గడప మీద పాలు పోయండి, కాసింత చిమ్మిలి, చలివిడి పెట్టండి, ఒక అరటిపండు ముక్క పెట్టండి. మరునాడు ఇంట్లో బంగారంతో కాని,వెండితో కాని,కొయ్యతో(చెక్క) కాని,మట్టితో కాని చేసిన నాగప్రతిమను పంచామృతాలతోనూ,జాజి,సంపెంగ లాంటి సువాసనగల పూలతోనూ పూజించాలి. ఈ నాగపూజ వలన సర్పదోషాలు నశిస్తాయి

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్: 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

చివరలో స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు పరిపాలనా పగ్గాలను బ్రిటీష్ వారు అప్పగించారు.

స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి దేశప్రజల్లో మంచి నమ్మకం ఏర్పడింది. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. కానీ! కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకునే నిర్ణయాలు మాత్రం అధిక సంఖ్యాకులైన హిందువులకు వ్యతిరేకంగా ఉంటూ వచ్చాయి.

మతం ప్రాతిపదికగా దేశం ముక్కలైంది. కాంగ్రెస్ నాయకులు ఇక్కడ మైనార్టీల మన్నన పొందటం కోసం పంపకాలలోనూ పాకిస్థాన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం, చివరకు ఇక్కడి మైనార్టీలకు కూడా అదే ప్రాముఖ్యం. దేశానికి నిజమైన వారసులైన మెజార్టీ హిందువులకు మాత్రం ప్రాముఖ్యం మాట అటుంచి, మెజార్టీలకు వ్యతిరేకంగానూ, దేశప్రయోజనాలకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకోవడంతో అనేక మంది ఆనాటి దేశభక్తులకు, కొందరు కాంగ్రెస్ నాయకులకు తీవ్ర మనోవేదనకు గురిచేసింది. ఇందుకా! దేశ స్వాతంత్ర్యం కోసం కొన్ని లక్షల మంది బలిదానం చేసింది. అనే భావన ఏర్పడింది. ఈ కారణంగానే అనేక మంది కాంగ్రెస్ నాయకులు మరియు మొదటి తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన మేధావులు వారి పదవులకు రాజీనామా చేసి మెజార్టీల కోసం గళం విప్పటానికి ప్రత్యేక పార్టీలు ప్రారంభించారు. వారిలో డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ, డా.బి.ఆర్.అంబేడ్కర్, సి. రాజగోపాలాచారి, టంగుటూరి ప్రకాశం పంతులు, మినూ మసాని, ఎన్.జి.రంగా, దర్శన్ సింగ్ ఫెరుమాన్, ఉథమ్‌సింగ్ నాగోకే, కె.ఎమ్.మున్షీ ముఖ్యులు. వీరేకాదు స్వాతంత్రానికి పూర్వం కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ విధానాలతో విసుగుచెంది అనేక మంది బయటకు వచ్చి పార్టీలు ప్రారంభించారు. వారిలో నేతాజీ సుభాస్ చంద్రబోస్, పండిట్ మదన్ మోహన్ మాలవ్య, లాలాలజపతిరాయ్, నవీన్ చంద్ర రాయ్, వినాయక్ దామోధర్ సావర్కర్ ముఖ్యులు.

డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయవాద నేతల్లో ముఖ్యుడు. ఈయన హిందుత్వ, హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ రాజకీయాలలోకి రావటానికి ముందు కలకత్తా విశ్వవిద్యాలయం కులపతి (ఎజ) గా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలోచురుకుగా పాల్గొని స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ పార్టీలోఉంటూ బెంగాల్ శాసనసభకు ఎన్నికై (1941-42 సం.లో) బెంగాల్ ప్రావిన్సు మొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ ముస్లిమ్ సంతుష్టీకరణ విధానాలు నచ్చక కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి హిందూ మహాసభలో ప్రవేశించి 1944లో ఆ సంస్థకు అధ్యక్షుడైనారు. దేశంలో హిందువులపై జరిగే దాడులకు వ్యతిరేకంగా గళం వినిపించేవారు.

స్వాతంత్ర్యానంతరం జవహర్‌లాల్ నెహ్రూ తన తాత్కాలిక ప్రభుత్వంలోని మంత్రివర్గంలో పరిశ్రమల శాఖామంత్రిగా శ్యాంప్రసాద్ ముఖర్జీని తీసుకున్నారు, కానీ! నెహ్రూ అనుసరించే విధానలతో విభేదించి ఏప్రియల్ 6, 1950న ముఖర్జీ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు.

అధిక సంఖ్యాకులైన హిందువుల హక్కుల గురించి, వారిపై జరుగుతున్న అన్యాయాల గురించి పార్లమెంట్, చట్టసభలలో గట్టిగా గళం వినిపించడానికి ఒక రాజకీయ పార్టీ ఉండాలని భావించి, అప్పటికే హిందూ సంఘటన కోసం పని చేస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను రాజకీయ పార్టీని ప్రారంభించమని ఆ సంస్థ అధ్యక్షులు సర్ సంఘ్ చాలక్ పూజ్య మాధవరావ్ సదాశివరావ్ గోళ్వల్కర్ (గురూజీ) తో సమావేశమై అడిగారు. దానికి గురూజీ =లా రాజకీయ పార్టీగా మారదని మీరు పార్టీని ప్రారంభిస్తామంటే పూర్తి సహకారం అందిస్తామని శ్యాంప్రసాద్ ముఖర్జీకి మాట ఇచ్చారు.

డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆర్.ఎస్.ఎస్.సహకారంతో సంఘ్ స్వయం సేవకులైన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయా, అటల్‌బిహారీ వాజ్‌పేయి మొదలైన వారితో కలిసి అక్టోబర్ 21, 1951న ఢిల్లీలో భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించారు.

భారతీయ జనతా పార్టీ (దీజూ) ని మహావృక్షం అనుకున్నట్లయితే, భారతీయ జనతా పార్టీకి మాతృపార్టీ అయిన భారతీయ జన సంఘ్ పార్టీని మొక్కగా పేర్కొనవచ్చు. భారతీయ జనసంఘ్ పార్టీ మొక్క అయితే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ని విత్తనంగా భావించచ్చు.

భారతస్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చేరి, నాయకుడుగా ఎదిగిన ఒక మహాద్రష్ట కాంగ్రెస్ పార్టీ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి, కాంగ్రెస్ పార్టీకి ఒక దారి తెన్ను, స్పష్టమైన విధానాలు, స్వాతంత్ర్యం వచ్చాక అనుసరించవలసిన వ్యూహాలు కానీ, అసలు మన దేశం ఎందుకు స్వాతంత్ర్యం కోల్పోయిందో దానిని సరిచేసే వ్యవస్థకానీ లేదని గ్రహించి పార్టీ నుండి బయటకు వచ్చి 1925వ సం.లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ని స్థాపించారు. ఆయనే డాక్టర్‌జీగా పేరుగాంచిన డా. కేశవరావ్ బలీరాం హెడ్గెవార్.

మనం స్వాతంత్ర్యాన్ని సంపాదించడం కంటే ముందు ఎందుకు మన భారతదేశం అనేక పర్యాయాలు స్వాతంత్ర్యాన్ని కోల్పోయిందో దానికి పరిష్కార మార్గం వెతక్కుండా, మనం స్వాతంత్ర్యం సంపాదించినా దానిని నిలుపుకోలేము అనే మౌళిక విషయాన్ని పట్టుకొని డా.కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్ భారతీయుల్లో ఐకమత్యం, కలిసి పనిచేసే తత్వం లోపించడం వల్లే పిడికెడుమంది ఆంగ్లేయులు కొన్ని కోట్ల మంది భారతీయులను బానిసలుగా చేసుకోగలిగారని గుర్తించారు. కాబట్టి భారతీయుల్లో జాతీయభావాలను, సమిష్టి తత్వాన్ని పెంచేవిధంగా వ్యక్తి నిర్మాణం ప్రధానంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను పదిమంది పిల్లలతో నాగ్‌పూర్‌లో 1925వ సం. విజయదశమినాడు ప్రారంభించారు.

(మిగతా రేపటి సంచికలో)

## లయన్స్ క్లబ్ వారి సైన్స్ ఎగ్జిబిషన్ లో ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు ప్రథమ స్థానం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లయన్స్ క్లబ్, రాంనగర్ వారు నవంబర్ 1 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు 55వ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ నందు ఎస్ఎఫ్ఎస్ సిబిఎస్ఈ స్కూలు విద్యార్థులు కృత్రిమ మేధస్సుతో రూపొందించిన చంద్రయాన్-3 నమూనా సందర్శ కులను అమితంగా ఆకర్షించినది. చంద్రయాన్-3 రూప కల్పనను పని విధానం విద్యార్థులు సందర్శకులకు వివరించిన తీరు పలువురి ప్రసంసలను అందుకున్నాది. లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన ఈ సైన్స్ పోటీలో ఎస్ఎఫ్ఎస్ స్కూలు ఉపాధ్యాయులు అన్నపూర్ణ, సుహాసిని మరియు శివలక్ష్మి గార్ల పర్యవేక్షణలో ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులు భాంధవిక, అఖిల్, అమిత్ మరియు అనురాగ్ రూపొందించిన చంద్రయాన్-3 మోడల్ ప్రథమస్థానంలో నిలిచినది. లయన్స్ క్లబ్, రాంనగర్ వారు విజేతలకు బహుమతులను అందచేసారు. ఎస్ఎఫ్ఎస్ స్కూలు ప్రిన్సిపాల్ విజయ కుమార్ ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు. వారికి తోడుగా నిలిచి స్ఫూర్తినిచ్చిన ఉపాధ్యాయుల కృషిని ఆయన ప్రశంసించారు.



## ఆర్యవైశ్య సంఘసభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో డిప్యూటీ సీఎంముత్యాలనాయుడు ముఖ్యఅతిథి పాల్గొన్నారు. దేవరాపల్లిలో త్వరలో నిర్మాణం కానున్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాన్ని అందిస్తానని, సుందరమైన ఆలయనిర్మాణం చేసుకోవాలని సభ్యులకు సూచన చేశారు. దైవసంకల్పం తోనే ఏదైనా సాధ్యమవుతుందని, తను కూడ ఈ కుటుంబంలో సభ్యుడేనని అని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాస్కరరావు, కొప్పల వెలమ డైరెక్టర్ డా.వి.సింహాచలం నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, లలితా నాయుడు, అప్పలరాజు, గుండు రాంబాబు, ఆర్యవైశ్య సభ్యులు కొల్లూరు పైడిసెట్టి, వెత్సా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో జీరో అవర్ అవసరమా?

### పార్లమెంట్ సమావేశాల సందర్భంగా తరచూ జీరో



పార్లమెంట్ లో జీరో అవర్ సృష్టి కర్త రబిరే



ఆచార్య ఎన్ జి రంగా

**పా**ర్లమెంట్లో జీరో అవర్ గురించి వినటం, దాని వలన ఏవిధంగా అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు ఉపయోగం ఉందని గతంలో నేను ఒక ఇంటర్వ్యూలో ఆరు దశాబ్దాలల పాటు పార్లమెంటేరియన్ గా పార్లమెంట్ నిభందనలు ఔపోసనపట్టిన సీనియర్ పార్లమెంట్ సభ్యులు కీ. శే. ఆచార్య ఎన్ జి రంగా గారిని ప్రశ్నించినప్పుడు ఈ జీరో అవర్ వలన పార్లమెంట్ లో ఉపయోగం మాట అటుంచితే ఒక పార్టీ పై మరొక రొక పార్టీ సభ్యులు, లేదా అధికార పక్షం మీద ప్రతి పక్షం అప్పటికప్పుడు బురద జల్లుకునేందుకు ఉపయోగించు కోవటం తప్ప అంతగా ఉపయోగంలేదని ఆరోజుల్లోనే ఆచార్య ఎన్ జి రంగా గా ప్రసిద్ధిచెందిన గొగినేని రంగనాయకులు వివరించారు.1930 నుండి 1991 వరకు ఆరు దశాబ్దాలపాటు పార్లమెంట్, రాజ్య సభ సభ్యునిగా వున్న ఆయన పార్లమెంట్ నిబంధ నలు క్షుణ్ణంగా తెలిసిన గొప్ప పార్లమెంటీరియన్, స్వాతంత్ర్య పార్టీ వ్యవస్థాపకులు , స్వాతంత్ర్య సమర యోధులు,రైతు నాయకుడు,రైతు ఉద్యమా నికి చేసిన ఎనలేని కృషికి భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును అందుకున్న గొప్ప పార్లమెంటేరియన్ కూడా. అంతటి సీనియర్ సభ్యుడు జీరో అవరు గూర్చి అలా ప్రస్తావించటం ఎంతో దుర్వినియోగం అయితేగాని పేర్కొని వుండరు.

అసలు ఈ జీరో అవర్ ఎంతగా ప్రాచుర్యం జరిగిందో పార్లమెంట్ వ్యవహార సరళి తెలిసిన అందరికి తెలిసిందే. ఆయా నియోజక వర్గాల సమస్యలు జీరో అవర్ లో ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు పార్లమెంట్ సభ్యులు వినియోగించుకునే సమయం దీన్ని శూన్య కాలం, క్లిష్ట కాలంగా కూడా పిలిచే ఈ వ్యవధి ని పార్లమెంట్లో అత్యంత సీనియర్ సభ్యులైన ఆయన ఈ జీరో అవర్ గురించి మాట్లాడుతూ అప్పటికి అప్పుడు ఒకరి పై ఒకరు బురద జల్లులుకునే సమయంగా వర్ణించారంటే అది దుర్వినియోగం అవుతున్నట్లే! కాగా ఇంత ప్రసిద్ధి చెందిన జీరో అవర్ గూర్చి పూర్తి వివరాలు తెలుసుకోవాల్సి ఉంది.

పార్లమెంట్ సభ్యులు అంతకుముందు ప్రస్నోత్త త్తరాల సమయం ముగిసిన తరువాత, జాతీయ, ప్రపంచ ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి, ఇతర అనేక సమస్యలను లేవనేత్తేవారు. అలాంటి వాటిని పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రులు వెలుపల చేసిన విధాన ప్రకటన పై ఒక సభ్యుడు సభలోనే ఇలా అత్యవసర చర్చ జరిగేలా దీనికోక చట్టం చెయ్యాలని కోరగా, అది మిగిలిన సభ్యుల్లో కూడా ఆలోచన సబబుగా తోచింది. ఈ ఆలోచన ఫలితమే 9 వ లోక్ సభ లో అప్పుడు స్పీకర్ గా వున్న రబీరే అత్యవసరమైన ప్రజా ప్రాముఖ్యత కలిగిన సమస్యలు అప్పటి కప్పుడు లేవనేత్తెందుకు, సభా సమయాన్ని సక్రమమంగా నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమాల్లో జీరో అవర్ (శూన్యం కాలం ) పేరుపెట్టి 1962 లో ప్రవేశపెట్టటం జరిగింది. ప్రస్నోత్తరాల సమయం తరువాత,వెంటనే మధ్యాహ్నం 12 గంటలకు జీరో అవర్ ప్రారంభం అవుతుంది.

30 నిమిషాలు పాటు కేటాయించిన ఈ కాలంలో వారి వారి పార్లమెంట్ నియోజకవర్గాల అత్యవసర సమస్యలు లేవనేత్తడానికి ఒక్కో సభ్యుడుకి 3 నిమిషాలు సమయం ఉంటుంది.అయితే సాధారణంగా సభ్యులు తమ సమస్యలను ఈ జీరో అవర్ లో లేవనెత్తేందుకు ఆరోజు సభలో స్పీకర్కి గాని రాజ్యసభ సభ్యులయితే చైర్మన్ కి గాని ఉదయం 10 గంటలలోపు సభ్యులు తాము లేవనేత్తే అంశాన్ని నోటీసులో తప్పనిసరిగా పేర్కొనాల్సి ఉంటుంది.దాన్నిబట్టే స్పీకర్ లేదా రాజ్యసభ చైర్మన్ ఆయా అంశాలను ఆరోజు అనుమతించవచ్చు, లేదా తిరస్కరించ వచ్చు కూడా.

అయితే మారిన రాజకీయ పోకడలు, సెన్సేషన్ వార్తల కోసం అప్పట్లో మీడియా మొగల్స్ గా ప్రసిద్ధి చెందిన కొన్ని పత్రికల యాజమాన్యాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేక అనుకూలంగా వార్తలు రాసేందుకు అప్పటికప్పుడు జరిగే చర్చ గూర్చి వార్త కవరేజి కోసం ఈ జీరో అవర్ ని ఆయుధంగా చేసుకుని కొంతమంది అనుకూల పార్లమెంట్ సభ్యులతో ప్రశ్నలు అడిగించేందుకు ప్రోత్సహించేవారు.దానితో ఈ అత్యవసరంగా ప్రభుత్వ దృష్టికి తేవాల్సిన ఈ కాలం కాస్తా వాద, ప్రతివాదాలతో సభ గందరగోళంగా మారిపోయి వాయిదా వేసేంతవరకు వెళ్ళేది. ఈ జీరో అవర్ కోసం సమర్పించిన నోటీసు ఒకటి, వచ్చిన 3 నిమిషాల అవకాశంలో అడిగేది మరొకటి అయి సభ గందరగోళంగా మారేది.అందుకే 60 ఏళ్ళ పాటు పార్లమెంటీరియన్ గా వున్న 95 ఏళ్ళ వయసున్న దివంగత నాయకుడు ఆచార్య గొగినేని రంగనాయకులు (ఆచార్య ఎన్. జి రంగా) ఈ జీరో అవర్ లో జరిగే గందరగోళం తో విసిగిపోయి దీన్ని ఒకరిపై ఒకరు బురద జల్లుకునే శూన్య సమయం, ఇది అంత అనుకూలంగా లేనిదని పేర్కొని ఉండి వుంటారు. అయితే అదృష్టవశాత్తు అప్పట్లో బురద జల్లుకున్నా ఇప్పటిలా వ్యక్తిగత దూషణలు,భూషణలు శృతిమించక పోవటం ఆ సీనియర్ పార్లమెంటేరియన్కి గొప్ప అదృష్టమనే చెప్పక తప్పదు.



చలాది పూర్ణచంద్ర రావు
9491545699

## ఆలోచించండి

ఆచరించాలా? లేదా? అన్నది మీ యిష్టం.

భయపడే విశేషాలు ఏమీ లేవు కంగారు పడకండి.

మీకు 60 ఏళ్ళు దాటాయా? పిల్లల పెళ్ళిళు అయిపోయాయా?

అయితే ఒకసారి ఈ వ్యాసం చదవండి!

మొదటి విషయం 'సర్దడం'.

**కిచెన్....** వంటగది ఒక్కసారి చూద్దాం! ఎన్ని ఎక్స్ట్రా గిన్నెలు, డబ్బాలు, కంచాలు, క్యారేజులు, క్యాన్లు, ఇత్తడివి, రాగివి, కంచువి, దేముడి సామాన్లు, ప్లాస్టిక్, గాజు, టప్పర్వేర్, ఇంకో వేర్, ఆ వేర్, ఈ వేర్.

పిల్లల పెళ్ళిళ్ళకీ, వ్రతాలు, నోములకీ, ఆఖ రికి మనవల బారసాల,అన్నప్రాసనల లాంటి శుభకార్యాలలో ఇరవై, ముప్పైమందికి కూడా బ్రేక్ఫాస్ట్ నుంచి డిన్నర్ వరకూ క్యాటరింగ్.

మంచినీళ్ళు, నెయ్యి, తినే విస్తరి, తాగేం దుకు ప్లాస్టిక్ గాజులూ అన్నీ ఆ ప్యాకేజ్ లోనే. మరి మనకి అన్ని గిన్నెలు, కంచాలు ఎందు కటా? మిగిలిన ఫుడ్ తీసుకోవడానికి మన దగ్గర రెగ్యులర్ గా వాడే బొచ్చెలు బోలెడు.

ఒకసారి , నిచ్చెన వేసుకుని పైన ఉన్న సామాన్లు చూద్దాం!

ఏం చేస్తాం ఆ ఇత్తడి సామాను? మనం పోతే, ఒక్కసారి ఊహించుకోండి!

అవన్నీ ఓ కూలివాడికిచ్చి దింపించి, పట్టుకుపోండి ఎవరికి కావాల్సినవి వాళ్ళు అంటారు మన పిల్లలు. అంతేనా? లేదంటే వాళ్ళింటికి తీసుకువెళతారంటారా? వాళ్ళిల్లు ఏమైనా ఖాళీగా ఉంటుందంటారా?

వాళ్ళ విసుగు, చిరాకు చూపులు ఓ సారి ఊహించుకోండి. "ఇవన్నీ దాచుకున్నారు , వెళ్ళేటప్పుడు పట్టుకెళదామనుకున్నారేమో " అని గొణుక్కుంటారు కదా! ఔనా?

ఆర్థికంగా ఉన్నవాళ్ళు ఏదో ఒక అనాధ శరణాలయంకి గానీ, వృద్ధుల ఆశ్రమానికి కానీ ఇచ్చేయాలి.

అక్కడ ఎవడు తినేస్తాడో, అసలువాళ్ళకి అందుతుందో లేదో, ఇవన్నీ ఆలోచించకూడదు. మనం ఒక అనాధ శరణాలయానికి ఇచ్చేసాం, అక్కడితో మన పనయిపోయింది, అంతే, అనుకుని ప్రశాంతంగా ఉండాలి.

అలాగే మధ్య తరగతి వారయితే, అమ్మేయాలి. ఆ డబ్బులు ఉంచుకొని పనిమనుషులకి , హౌస్ కీపింగ్, వాచ్మాన్, సెక్యూరిటీ ఇలా అందరికీ పంచేయాలి. మినిమమ్ వస్తువులు ఉంచుకోవాలి అంతే .

దేముడి మందిరం విగ్రహాలతో నింపేయకూడదు. దేముళ్ళని కూడా తీసుకువెళ్ళకుండా పిల్లలు అమ్మి పారేసారు, అన్న అప్రదిష్ట పిల్లలకు రానీయకూడదు.

**ఇక బీరువా నిండా చీరలు**

**చీరలు:** అసలు మనకు చీరలు ఎన్ని కావాలి? ఓ 30, పోనీ ఓ 50, అవి ఉంచుకోవాలి. పదేళ్ళ క్రితం కొన్న చీరలు తీసేయాలి. పట్టుచీరలైనా ఎక్కువ రోజులు బీరువాలో ఉన్నా చీకిపోతాయి.

కొన్ని చీరలు లాంగ్ ఫ్రాక్స్ కుట్టించుకోవడానికి మన చుట్టాలలో పిల్లలకు ఇచ్చేయాలి. మేము రిచ్ అని గోల పెట్టేవారికి కాదు. ఎవరికి ఇవ్వాలో మనకు తెలుసు.

**ఇక లాకర్....** చిన్నా చితకా వాడని వెండి సామానూ, కాయిన్స్ తీసేసి ఓ వెండి కంచంగా కానీ, పూజ ప్లేట్ గా కానీ మార్చేయాలి. పిల్లలు పంచుకోవడం ఈజీ. లేదంటే గంధం గిన్ని 10 తులాలంటే, కుంకుమ భరిణె 10తులాల 10 మిల్లీ గ్రాములుందని కూడా గొడవలొస్తాయి.

ఇక ఓ 4 రకాల ముక్కు పుడకలు, ఓ పది రకాల చెవుల దిద్దులు , శ్రావణమాసం రూపులు వీటన్నిటినీ కూడా సర్దేయాలి. 70 ఏళ్ళు వచ్చాక ఒకే రకమైన చెవుల దిద్దులు , ముక్కుపుడకలు, ఉంగరాలు అవీ మనకు నచ్చినట్లుగా చేయించుకుని పెట్టుకోవాలి.

**ఇక, కప్ బోర్డ్స్...** రిటర్న్ గిఫ్ట్ గా వచ్చిన రకరకాల సామాన్లు ఉంచుకుని ఏం చేస్తాం? అనాధాశ్రమాల్లో పెళ్ళిళ్ళు చేసుకునే ఆడపిల్లలకి సారె గా ఇవ్వచ్చు!

షాల్స్, వాడని దుప్పట్లు ఒక పెద్ద బ్యాగ్ లో వేసుకుని కార్ లో పెట్టుకొని రోడ్లమీద పడుకునే వారికి కప్పిరావాలి.

తిరిగి ఏమీ ఆశించకుండా చేసిన దానాలకే పుణ్యం వస్తుంది. ఆశించి చేసేవి ఏవీ ఫలితాన్ని ఇవ్వవు.

ఇల్లు, మనసు, బుర్రా కూడా ఎంత ఖాళీ చేసుకుంటే అంత మంచిది. పిల్లలకి కావాల్సిన వస్తువులే ఉంచాలి. వారిని ఇబ్బంది పెట్టకూడదు.

మన ఇన్స్యూరెన్స్ ఫైల్స్, హెల్త్ ఫైల్స్ అన్నీ జాగ్రత్త చేసుకోవాలి. మందుల బాక్స్ ఎప్పటికప్పుడు సర్ది ఉంచుకోవాలి.

ఇక మనం పోయాక, పిల్లలు వస్తే కనుక అయోమయం, అంధకారంలో ఉంటారు. వారికి అందరూ సలహాలు ఇచ్చేవారే! ఏం చేయాలో తోచక బిక్కు బిక్కు మంటారు. అందుకే, మనమే వీలు చేసుకుని అన్ని విషయాలు చెప్పి ఉంచాలి, లేదా వ్రాసి ఉంచాలి ఏం చేయాలో ఎలా చేయాలో అన్న విషయం.

ఆ పన్నెండురోజులూ అయ్యాక, వాళ్ళకి ఉద్యోగ హడావుడిలే! అందుకే మన సామాను ఈజీగా క్లియరాఫ్ చేసుకునే వీలు కల్పించాలి.

భాగస్వాముల్లో ఒకరు పోతే, ఇంకొకరు ఎప్పుడూ లేని ఎమోషన్స్ చూపి పిల్లల్ని విసిగిస్తారు. మనిషే శాశ్వతం కాకపోయిన తర్వాత, ఇంక దేనికి విలువ ఇవ్వాలో మనమే విజ్ఞతగా నిర్ణయం చేయాలి, వ్యవహరించాలి.

ఫొటోలు కూడా మనం అలా వెళ్ళగానే, ఇలా డస్ట్బిన్ లోకి వెళతాయి. వాళ్ళేం చేసుకుంటారు? మన అభిలాషలన్నీ మన పిల్లల మీద రుద్దకూడదు.

మరో ముఖ్యమైన మాట. ఆడపిల్లలకి ఇవ్వాలనుకున్నవి మన చేతులమీదుగానే ఇచ్చేసుకోవాలి. వాళ్ళ అన్నదమ్ములని అడిగి, వాళ్ళు ఇవ్వక, పిల్లలు గొడవ పడి , కొట్టుకుని, తిట్టుకునే వరకూ విషయం రచ్చకెక్కించకూడదు. మన సంపాదన మన ఇష్టం అది స్పష్టంగా కోడళ్ళకి/ అల్లుళ్ళకీ తెలియచెప్పాలి. ఈ విషయంలో మొహమాటం కూడదు.

సర్దడం మొదలుపెడదాం! ఈ రోజునుండే. చాలా టైముంది అని మాత్రం అనుకోకూడదు. హాయిగా ఫ్రీ బర్డ్ లా ఉండాలి. జీవితాన్ని మనకు నచ్చినట్లుగా ఆనందంగా, ఆధ్యాత్మికంగా మలచుకోవాలి.

ఇప్పటివరకూ పట్టుక్కూర్చున్న ఇల్లు, ఆస్తులు, ఆభరణాలు, దుస్తులు, పిల్లలు, మనవలు, బాధ్యతలు మీద మమకారం తగ్గించుకోవాలి. రోజు రోజూ పూట పూటా విచారాలను వదిలి ఆనందంగా ప్రయాణానికి సిద్ధం కావాలి.

పిల్లలతో మనసా వాచా హృదయం లోంచి మంచి మాటలు మాట్లాడాలి. కొడుకు విషయాలు కూతురు దగ్గర, కూతురు విషయాలు కొడుకు దగ్గర చెప్పడం తగ్గించుకోవాలి.

కోపాలు, తాపాలు పూర్తిగా మర్చిపోవాలి. పిల్లలను మనవలను మనసారా దగ్గరకు తీసుకుని ఆప్యాయతలు పంచి, దీవించాలి

మనం వెళ్ళిపోయాక కూడా , మనల్ని కనీసం ఒకరో, ఇద్దరో ఆదర్శంగా తీసుకొనేటట్లు జీవించాలి. మన మరణానంతరం పిల్లలు గొడవలతో, చికాకులతో కాకుండా ప్రశాంతంగా ఉండేలా చూసే బాధ్యత కూడా మనదే!

# సచివాలయాలు, ఆర్బీకేలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు అన్నారు. యలమంచిలి మండలంలోని పోతిరెడ్డిపాలెం, కృష్ణాపురం, పులపర్తి గ్రామాలలో రూ.71లక్షలతో నిర్మించిన, రైతు భరోసా కేంద్రాలను, పురుషోత్తపురంలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పంచాయతీకి రూ.40 లక్షల పైగా వెచ్చించి 12 మంది సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పేద ప్రజలకు సక్రమంగా పనులు చేయలేకపోవడం, ఆలస్యం చేస్తూ పేద ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ చాలా ఇబ్బందులు పెట్టారన్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి పని సచివాలయాల్లో సిబ్బంది ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీ రాజాన శేషు,వైసీపీ రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, రేగుపాలెం సర్పంచ్ రాజాన మహాలక్ష్మి,ఎంపిడిఓ అప్పలనాయుడు, పంచాయతీ రాజ్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ మునిశేఖర్,జేఈ సోమశేఖర్,ఈఓపీఆర్డిఓ దీపిక,వైసీపీ నాయకులు రాజాన శ్రీను,మొగ్గా శివ, మద్రి రాజు,ఎల్లపు శ్రీరాములు, పూటకూటి శేఖర్,ఇతర ప్రజాప్రతి నిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ. ఇంటర్ సర్కిల్ వాలీబాల్ పోటీలు ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా - అమరావతి సర్కిల్ వెల్ఫేర్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ సర్కిల్ వాలీబాల్ పోటీలు గురువారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 16 సర్కిళ్ల పరిధిలో 16 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న క్రీడల్లో పలువురు క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. తొలి రోజు స్థానిక ఎల్.డి.ఎం., ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో దేశంలో ఉన్న 16 సర్కిల్స్ స్టేట్ బ్యాంకు ఉద్యోగుల నుంచి ఎంపిక చేసిన మేటి ఆటగాళ్ళందరూ పాల్గొంటారని ఎల్.డి.ఎం. తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్.బి.ఐ. అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అరకు వ్యాలీలో రైతులకు వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన



**విజయవాడ, (పీఐబీ):** వికసిత భారత సంకల్ప యాత్రలో భాగంగా అరకు మండలంలో రైతులకు డ్రోన్ ద్వారా వివిధ వ్యవసాయ ప్రక్రీయలపై అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్రమోదీ సంకల్పంతో దేశవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నారు దీనిని బుధవారం రాష్ట్ర గవరన్నర్ శ్రీ ఎస్ అబ్దుల్ నజీర్ జెండా ఊపి అరకు నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా బుదవారం అరకువేలీలోని చినలబుడు, పాచిపెంట గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి వ్యవసాయ అధికారులు రైతులకు,గ్రామస్తులకు వివిధ వ్యవసాయ ప్రక్రీయలపై అవగాహన కల్పించారు . మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ టి కిషోర్‌బాబు నేతృత్వంలో గరుడ ఏరోస్పేస్ సిబ్బంది గ్రామాల్లో డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో రైతులకు డ్రోన్ ద్వారా మందుల పిచికారి, విత్తనాల జల్లడం లాంటి ప్రక్రీయలపై అవగాహన కల్పించారు. అరకువేలీ వికసిత భారత్ సంకల్ప యాత్ర పర్యవేక్షకులు, ఎంపిడిఓ శ్రీ సిహెచ్ వేంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులు వికసిత భారత్‌సంకల్ప యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఇందులో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్కిరెడ్డిపాలెంలో వై ఎపి నీడ్స్ జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల అక్కిరెడ్డిపాలెం గ్రామ సచివాలయం దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ , మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి శెట్టి వరాహ సత్యవతి , మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను సచివాలయంలో బోర్డుపై పొందుపరచడం జరిగింది.తదుపరి గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని విషయమై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరించారు. సాయంత్రం ఐదు గంటలకు తారకరామా కాలనీ వద్ద వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కిరెడ్డిపాలెం వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు నారపిన్ని ప్రసాద్, గ్రామ సర్పంచ్ సాలపు శాంతి సూరప్పారావు,సచివాలయం కన్వీనర్ అమిటి ధనలక్ష్మి, అప్పలరాజు, గృహ సారధులు బొండా అప్పారావు, కృష్ణం రాజు, అక్కిరెడ్డి శ్రీను, తామర్ల వెంకట అప్పారావు, పంతం శ్రీను, తంగేటి నూకేశ్, అంజలిన రాజశేఖర్,సాలపు నంది, అక్కిరెడ్డి మహాలక్ష్మి నాయుడు, దేవుళ్ళు నాయుడు.వైస్ ఎంపీపీ విల్లూరు కుమారి చంద్రశేఖర్, మండల కోప్షన్ మెంబెర్ బొండా అప్పలరాజు, గొలగాం సర్పంచ్ నరసింగ రావు, కోడూరు సర్పంచ్ సేనాపతి లక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ ముమ్మిన అప్పలనాయుడు ,ఎంపీడీవో, ఈవోపీఆర్డి,సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు గ్రామ కార్యదర్శి, గృహసారథులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ జంక్షన్ నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకు రహదారి విస్తరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ జంక్షన్ నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకు జీవీఎంసీ నిధులు సుమారు కోటీ 96 లక్షల రూపాయలో విస్తరణ పనులు చేపట్టారని, 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ప్రతిపాదన మేరకు నిధులు మంజూరు అయ్యాయని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు విస్తరణ పనులను కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, జీవీఎంసీ ఈఈ చిరంజీవి, ఏఈ సుమిత్ర లతో కలిసి గురువారం రత్నాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ రహదారి గతుకులమయంగా ఎంతో అధ్వాన్నంగా ఉండడంతో హైవే అథారిటీ వారితో మాట్లాడి రోడ్డు వేయించడం జరిగిందన్నారు. ఆ సమయంలోనే డైట్ జంక్షన్ నుంచి సుంకర్‌మెట్ట జంక్షన్ వరకు 60 అడుగుల మేర సుమారు 1.2 కిలోమీటర్లు రహదారి విస్తరణచేసేందుకు కార్పొరేటర్ నీలిమ ద్వారా ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. దీంతో నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభం అయ్యాయని దీనిలో భాగంగా 4 అడుగల మేర డివైడర్‌తో పాటు మధ్యలో పూర్తిస్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేస్తారన్నారు. అలాగే రైతుల కోరిక మేరకు రోడ్డుకు ఆనుకొని ఉన్న కల్వర్టులో పూడికలు తీయించాలని, అలాగే డైట్ జంక్షన్ సమీపంలోగల పంటకాలువకు కాంక్రీట్‌తో రిటైనింగ్ వాల్ నిర్మించాలని అధికారులకు సూచించామన్నారు. దీనికి అధికారులు అంగీకరించారన్నారు. అలాగే విస్తరణ పనులు పూర్తియిన తరువాత రెండవ విడతలో రోడ్డుకు ఇరువైపుల డ్రైన్లు ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలను అధికారులకు ఇవ్వడం జరుగుతుందని రత్నాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 80వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి కొణతాల భాస్కరరావు, సిలపరశెట్టి బాబి, మొల్లి రమణబాబు, ఆళ్ల ప్రవీణ్, రేబాక ఇంద్రకుమార్, మళ్ల రామచంద్రరావు, ఉండ్రాళ్ల కన్నారావు, కొణతాల పరదేశినాయుడు, కోటిపల్లి శ్రీను, సాలాపు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి సి.హెచ్.సి 50పడకలకు మార్పులు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి సిహెచ్ సి 30నుంచి 50పడకలకు అప్గ్రేడ్ చేయబడి మన ఎంపీ బి వి సత్యవతి స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతులు మీదగా ఘనంగా ప్రభుత్వహాస్పిటల్ ప్రారంభంజరిగింది. హాస్పిటల్ లో కట్టిన నూతన భవనాలు ఆపరేషన్ తదితర థియేటర్ లను ప్రాంరంభమైనవి. ఎంపీ మాట్లాడుతూ తరుచు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా ఇక్కడ హాస్పిటల్ అప్గ్రేడ్ చేయడం ఇక్కడ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అందరు ఆరోగ్యం గా ఉండాలన్నారుమన సీఎం జగన్ విద్యా కు వైద్యం నకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇదే దానికి నిదర్శనం అన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు కు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించి ప్రజల అందరు ఆరోగ్యం తో ఉండాలని తగు విదంగా పాలన జరుగుతుందని నాడు నేడు లో స్కూల్స్ అభివృద్ధి ఇచ్చిన హామీలు నెరవేరాలని అన్ని చేసే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు హాస్పిటల్ లో అన్నీ టేస్ట్ లు మంచి మందులు దొరుకుతాయని దీన్ని అందరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం గా ఉండాలని కోరారు మిగత నాయకులు వీసం రామకృష్ణ ఎంపీ ఎమ్మెల్యే లకు సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో సత్యవతి విష్ణుమూర్తి జడ్పీటీసీ కాసులమ్మ ఎంపీపీ రత్నం వైస్ ఎంపీపీ నానాజీ సర్పంచ్పా కుమారి వైసీపీ పార్టీ మండలం అధ్యక్షులు శీరం నర్సింహా మూర్తి గొర్ల బాబురావు చంద్రరావు శేషారత్నం మనిరాజు తదితరులు వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విజయవాడలో ప్రముఖ కార్డియాలజిస్ట్ మృతి

## తన గుండె పోటు ను గుర్తించలేని ప్రముఖ బై పాస్ వైద్య నిపుణుడు



విజయవాడలో ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణుడు గుండెపోటుతో మృతి చెందారు. రమేష్ కార్డియాక్ హాస్పటల్స్‌లో సుదీర్ఘ కాలంగా కార్డియాలజీ సర్జన్‌గా పేరొందిన డాక్టర్ పాటిమళ్ల శ్రీనివాస ప్రసాద్ మంగళవారం రాత్రి అనూహ్యంగా సైలెంట్ కార్డియాక్ అరెస్ట్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు.

వైద్యులైన శ్రీనివాస్ దంపతులు సుదీర్ఘ కాలంగా వైద్యులుగా గుర్తింపు పొందారు.

డాక్టర్ శ్రీనివాస్ గుండె జబ్బుల వైద్యుడిగా కోస్తా జిల్లాల్లో గుర్తింపు పొందారు. కార్డియాక్ సర్జన్‌గా ఎంతో మందికి చికిత్సలు చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రులకు వచ్చే వారిని శస్త్ర చికిత్సలతో ప్రాణాలు కాపాడారు. గుండె సమస్యలు తలెత్తే విధానం గురించి రోగులకు అర్థమయ్యేలా వివరించే వారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం వచ్చే ఎంతోమందికి చివరి నిమిషాల్లో ప్రాణాలు నిలబెట్టారు. ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టిన విజయవాడ రమేష్ హాస్పటల్లో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం వైద్యుల్ని కలిచి వేసింది.

పాతికేళ్లకుపైగా వేలాది మందికి బైపాస్ శస్త్ర చికిత్సలు చేశారు. కోస్తా జిల్లాల్లో హృద్రోగ నిపుణులు పెద్దగా లేని సమయంలో జిల్లాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధులను గుర్తించి వైద్యాన్ని సూచించేవారు. తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న వారికి బైపాస్ సర్జరీలను సమర్థవంతంగా నిర్వహించారు. సోమవారం భార్యతో కలిసి హైదరాబాద్ నుంచి కారులో విజయవాడ వచ్చిన ఆయన అర్థరాత్రి దాటాక సైలెంట్ స్ట్రోక్‌తో ప్రాణాలు కోల్పోయారు.

డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ నగరంలోని గాంధీ నగర్‌లో సాయంత్రం పూట కార్డియాలజి క్లినిక్ సైతం నిర్వహించే వారు. కోవిడ్ నుంచి సొంత క్లినిక్ నడపడం ఆపేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం అర్థరాత్రి దాటిన తర్వాత గుండెపోటుకు గురయ్యారు. రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు ఫ్రిడ్జిలో వాటర్ బాటిల్ తెచ్చుకుంటానని హాల్లోకి వెళ్లిన ఆయన చాలా సేపటి వరకు లోపలకు రాలేదు. సైలెంట్ కార్డియాక్ అరెస్ట్‌కు గురి కావడంతో అనూహ్యంగా ప్రాణాలు కోల్పోయారు. చాలా సేపటి వరకు డాక్టర్ శ్రీనివాస్ బెడ్‌రూమ్ లోపలకు రాకపోవడంతో బయటకు వచ్చి చూసిన భార్యకు ఆయన అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించారు.

డాక్టర్ శ్రీనివాస్ గుండెపోటుకు గురైనట్టు గుర్తించిన ఆయన సతీమణి వెంటనే సిపిఆర్ చేశారు. అత్యవసర చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. అప్పటికే ప్రాణాలు కోల్పోయారు. భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. చిన్న కుమార్తె నెదర్లాండ్స్ నుంచి బుధవారం వచ్చిన తరువాత అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

కార్డియాలజిస్ట్‌గా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వేలాది మందికి శ్రీనివాస్ సేవలందించారు. లిఆయన కుటుంబంలో పలువురు కార్డియాలజీ నిపుణులు ఉన్నారు. భార్య, అల్లుడు, వియ్యంకులు అంతా వైద్యులే ఉన్నా చివరి వరకు సైలెంట్ స్ట్రోక్‌ను ఎవరు గుర్తించలేకపోయారు. శ్రీనివాస్ గతంలో రోజుకు గంటపాటు వ్యాయామం చేసే వారని, ప్రస్తుతం రోజా గంట పాటు వాకింగ్ చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎటువంటి అలవాట్లు లేని ఆయన రోజుకు 70-80 మంది రోగులను చూసి వైద్యం అందిస్తారు. తనకు ముంచుకొచ్చిన ముప్పును మాత్రం గుర్తించలేకపోయారని సహచర వైద్యులు విచారం వ్యక్తం చేశారు.

# నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్న ఎంపీపీ కుటుంబ సభ్యులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** నాగుల చవితి పండగను గురువారం పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు.

# అలరించిన ఏకపాత్రాభినయం పోటీలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్ లో గ్రంథాలయ వారోత్సవములు లో భాగంగా మూడవరోజు చిన్నారులు వేసిన ఝాన్సీ లక్ష్మీ భాయి ఏకపాత్రాభినయం పోటీలు పలువురు ని అలరించాయి. హెచ్.ఎమ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తులను బయటకు వెలికితీసి ప్రోత్సహించడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. అనంతరం కథల పోటీలు , నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఫల్గుణరావు , ఎవి.ఎల్.ఎన్..కుమారి ,రమేష్ బాబు ,చిన్నారావు, శ్రీదేవి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి లో కేజీబీవీ పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది చిన్నప్పుడు పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన మాట్యూరిటీ ఉండదని అలానే చదువు సమాజం లో ఉన్నంతవరకు ఉన్నతి స్థితిలో ఉండాలంటే తన కాళ్ళ మీద తాను నిలబడి మంచి భవిష్యత్తుకు ప్రణాళికలు ఉండాలని అందుకే చదువు ముఖ్య పాత్ర అని వారన్నారు. చదువు తో పాటు వృత్తి విద్యాకోర్సులు కూడా అవసరం అని దానికి తగువిధంగా ప్రయత్నం చేయండి అని విద్యార్థుల కు చెప్పారు .ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్ సూపర్వైజర్ కె.లలిత, ఐసీపీయస్ నుంచి లోవరాజు అంగన్వాడీ కార్యకర్తలు దుర్గ, జయలక్ష్మి, లక్ష్మి,కేజీబీవీ టీచర్లు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# అనకాపల్లి సుంకర మెట్ట రోడ్డు విస్తరణలో అభ్యంతరాలు తెలపండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగర పాలక సంస్థ 7వ జోన్ పరిధిలోని అనకాపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి జంక్షన్ నుండి సుంకరమెట్ట జంక్షన్ వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 100 అడుగుల వెడల్పు గల సుంకరమెట్ట రహదారిని విస్తరణలో సంబంధించిన సర్వే నెంబర్లు, వాటి వివరాలను జివిఎంసి 7వ జోనల్ కార్యాలయంలోను (అనకాపల్లి జోన్), జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ జాబితాను ప్రదర్శించడమైనదని, వాటిపై అభ్యంతరాలు, సూచనలను సంబంధిత నిర్వాసితులు తెలియజేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గురువారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

అనకాపల్లి సుంకర మెట్ట రహదారి విస్తరణ నిర్వాసితులుగా 97 మందిని గుర్తించామని, వారి పేర్లు, ఫోన్ నెంబర్లతో పాటు కోల్పోయిన నిర్వాసితుల వివరాలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన అంశాలతో అభ్యంతరాలు ఉంటే ఈరోజు నుండి 15 రోజుల్లోగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గాని, జోన్ 7 అనకాపల్లి జోనల్ కార్యాలయంలో గాని తెలియజేయవలసినదిగా పేర్కొన్నారు. అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకున్న అనంతరం వాటి ఆధారంగా నిబంధనల ప్రకారం టిడిఆర్ బాండ్లను జారీ చేయబడతాయని కమిషనర్ తెలిపారు.

# మంచినీటి సౌకర్యానికై ఎంపీ సత్యవతికి సబ్ జైల్ సూపరింటెండెంట్ విజ్ఞప్తి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎం.పి. కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి.సత్యవతి ని స్థానిక సబ్ జైల్ సూపరింటెండెంట్ వై.ఎన్.గణేశ్ రెడ్డి మర్యాద పూర్వకముగ కలిసిదుశ్శాలువాతో సత్కరించారు. తదుపరి నూతన జిల్లా ప్రధాన కేంద్రం అనకాపల్లి పట్టణం లో గల గ్రేడ్ 1 సబ్ జైల్ లో ఖైదీల సంస్కరణలు,సదుపాయములలో భాగముగ త్రాగు నీరు సదుపాయం కొరకు 250 లీటర్ల ఆర్.ఓ.వాట ర్ ప్లాంట్ సిస్టమ్ ను ఇప్పించి జైల్లో ఈ ముఖ్యమైన సదుపాయమునకు సహకారం అందించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా సత్యవతి స్పందించి సబ్ జైల్ లో ఖైదీల సంఖ్య కూడా పెరిగినందున ముఖ్యంగా జిల్లా కేంద్రానికి ప్రధాన గ్రేడ్ 1 సబ్ జైల్ అయి తన వంతు తప్పకఈ వాటర్ ప్లాంట్ సిస్టమ్ ను ఇప్పించగలందులకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం సంధానకర్త సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చ రల్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ జైల్ హెడ్ వార్డర్ బల్లా సబ్ జైల్ సూపరింటెండెంట్ వై.ఎన్.గణేష్ రెడ్డి,సబ్ జైల్ వార్డర్ డి.దుర్గా భవానీరావు,మాజీ జైల్ చీఫ్ హెడ్ వార్డర్ మైలపల్లి నూకరాజు పాల్గొన్నారు.

# సముద్ర నీటి కాలుష్య నియంత్రణపై కలెక్టర్ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సముద్రంలోకి ప్రవహించే వ్యర్థాలు, మురుగునీటితో సముద్ర జలాలు కలుషితం కాకుండా ఉండేందుకు గల నివారణ చర్యలు వేగవంతం చేయాలని, కలుషిత సముద్ర జలాల నివారణ చర్యలపై వీలైనంత త్వరగా నివేదిక తమకు అందజేయాలని జిల్లా కలెక్టర్ & వి.ఎం.ఆర్.డి.ఎ కమీషనర్ డా. ఎ.మల్లిఖార్జున కమిటీ సభ్యులను కోరారు.

విశాఖపట్నం ఏరియాలో సముద్రంలోకి ప్రవహించే వ్యర్థాలు, మురుగునీటితో సముద్రపు నీరు కలుషితమైందని డా. రాజేంద్రసింగ్, బోలిశెట్టి సత్యనారాయణ 2020లో హైకోర్టులో కేసు వేసిన సంగతి విదితమే.

ఈ విషయమై వి.ఎం.ఆర్.డి.ఎ కమీషనర్, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్త, విశాఖపట్నం కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్లను సభ్యులుగా కమిటీని ఏర్పాటుచేసి నాలుగు వారాల్లోగా నివేదిక అందజేయాలని హైకోర్టు ఆదేశించింది. వీరితో పాటు అదనంగా జివిఎంసి కమీషనర్, ఏ.యు సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ను సభ్యులుగా వి.ఎం.ఆర్.డి.ఎ కమీషనర్ నియమిస్తూ కలుషితం కాకుండా ఉండేందుకు గల చర్యలపై నివేదికను అందజేయాలని ఆదేశించారు.

వి.ఎం.ఆర్.డి.ఎ కమీషనర్ అధ్యక్షతన గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబరులో సముద్ర జలాలు కలుషితం కాకుండా ఉండేందుకు గల నివారణ చర్యలపై కమిటీ సమావేశం జరిగింది. కొత్త ఎస్.టి.పిలు/ఈ.టి.పిలను నిర్మించడం ద్వారా లేదా ఇప్పటికే ఉన్న వాటి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ సభ్యులకు సూచించారు.

హైకోర్టు ఆదేశాలకు కట్టుబడి కాలుష్య నియంత్రణ మండలి సేకరించిన నమూనాలను, జివియంసి, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ద్వారా నిర్వహించ బడుతున్న 18 మురుగునీటి శుద్ధి కర్మాగారాల ఇన్లెట్ మరియు అవుట్లెట్లు వ్యర్థాలు/మురుగునీటిని సమర్థవంతంగా శుద్ధి చేయడానికి సరిపోతాయన్నారు. అయితే ప్రస్తుత అవసరాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని నగరంలో అదనపు మురుగునీరు / ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాల్సిన స్థలాలను కూడా కమిటీ సూచించాలన్నారు. వీటిపై నాలుగు వారాల్లోగా హైకోర్టు నివేదిక కోరినందున, వీలైనంత త్వరగా తమకు నివేదిక అందజేయాలని వి.ఎం.ఆర్.డి.ఎ కమీషనర్ కోరారు.

ఈ సమావేశంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్త డి. సౌమ్య,కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ జి. నాగిరెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొ.వజీర్ మహ్మద్, వి.ఎం.ఆర్.డి.ఏ, జివిఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపలోనూ సంక్షేమ వెలుగులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఇదివరకు ఏ ప్రభుత్వమూ చేయని మేలును ప్రతి గడపలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొటగుల్లి భాగ్యలక్ష్మి గారు అన్నారు. గుడివాడ గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు వెళ్లి ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో అందించిన ఆర్థిక సాయాన్ని గణాంకాలతో సహ వివరించారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాపై అవగాహన కల్పించారు. జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించే అంశంపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో ఏ మాదిరి ఫలితాలొచ్చాయో ఈసారి అంతకుమించిన ఫలితాలు వచ్చే అవకాశం ఉందని ఆ విషయం తాను గడపగడపకు తిరుగుతున్న క్రమంలో స్పష్టమవుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తిరిగి స్థాపించబోతున్నామని దీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి పట్టం కట్టేందుకు సంసిద్ధ వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైయస్సార్సీపి పట్ల జగన్మోహన్ రెడ్డి పట్ల గిరిజన ప్రజలంతా ప్రేమ, అభిమానాన్ని చూపుతుండడం సంతోషదాయకమన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరిమంగ్లన్న దొర, పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా పంచాయతీ రాజు విభాగం అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండబాబు, ఎంపిటిసిలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, కుంతూరు నరసింహమూర్తి, దూసరి సన్యాసిరావు, సల్లా చిట్టెమ్మ, సచివాలయ కన్వీనర్లు కొట్టగుల్లి నాగేంద్ర, లకే సత్యవతి, మినుముల కన్నాపాత్రుడు, సీనియర్ నాయకులు మోద బాబురావు, కొట్టగుల్లి కొండాజీ, రమణ, పిట్ట నవీన్ , కొట్టగుల్లి నాని, కుంతూరు బొంజుబాబు, సమరెడ్డి ఊర్వశి రాణి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.


## సంతాన సాఫల్యతకు

ఆయుర్వేద మందులతో చికిత్స

కృత్రిమ పద్ధతులు కాకుండా ఎటువంటి ఆపరేషన్స్ లేకుండా మీరే మీ పిల్లలుగా పుట్టాలి అనుకునే వారు సంప్రదించండి.

Dr.R. Sivaji Ph.D., INFERTILITY SPECIALIST



ట్రైఫోర్స్ : మీ వ్యాదులకు మీరు వాడే మందులతో పాటు వాడిన ఆయా వ్యాదులు తొందరగా శాస్వతంగా తగ్గుతాయి ట్రైఫోర్స్ పోర్ట్ : వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తకు వాడే మందు. ఇది నిత్య యవ్వనంతో సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘకాలం జీవించేలా చేస్తుంది.

Online & offline Cell: 94401 04422


# ప్రగతికి ప్రతినిధి కమల్ బైద్



**రాజస్థాన్‌లో జన్మించి, రాజాంలో చదువుకొని, విజయనగరంలో ప్రయోజకుడై విశాఖలో ఎందరికో ఆపద్బాంధవుడుగా విరాజిల్లుతున్నారు కమల్ బైద్.**

పుణ్యదంపతులు కేసీ బైద్ మరియు శ్రీమతి సుందర్ దేవి దంపతులకు జన్మించిన కమల్ బైద్ తన 16వ ఏటా 1961లో అన్నగారైన పన్నాలాల్ బైద్‌తో కలిసి రాజస్థాన్ నుండి రాజాం చేరుకున్నారు. తొలిసారిగా 1961లో జనపనారను వత్తె జ్యూట్ ప్రెస్ పరిశ్రమను స్థాపించారు. అప్పటివరకు రాజాం పరిసర ప్రాంత ప్రజలకు జనుమును ఉత్పత్తి చేయడం, జనపనార మిల్లుకు సరఫరా చేయడం మాత్రమే తెలుసు. కమల్ బైద్ అన్నగారితో కలిసి స్థాపించిన జ్యూట్ ప్రెస్ అద్భుత విజయాలు సాధించింది. 1969లో మళ్లీ కమల్ బైద్ తన తెలివితేటలను ఉపయోగించి వేరుశెనగ కాయలను వలిచి గుళ్లు బయటకు తీసే యంత్రాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఆ పనిని సులభతరం చేశారు. 1972లో నూనె తయారు చేసే ఆధునిక యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసి వేరుశెనగ నూనెను స్థానికంగా తయారు చేయడం ప్రారంభించారు.

గ్రామ వాతావరణాన్ని యంత్రాలతో అభివృద్ధిపరిచి పారిశ్రామికవేత్తగా విజయం సాధించిన కమల్‌బైద్ పిల్లల విద్యాభ్యాసం కోసం 1992లో విశాఖకు మకాం మార్చారు. అద్భుతమైన వ్యాపార నైపుణ్యం గల కమల్ బైద్ ఆరోజుల్లోనే గ్రానైట్ వ్యాపారంలో ప్రవేశించి ఘన విజయం సాధించారు. 2001లో నగరంలో మొట్టమొదటి సారిగా కంప్యూటర్ స్టేషనరీ తయారు చేసే యంత్రాలను ప్రవేశపెట్టి ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అవసరమైన కంప్యూటర్ స్టేషనరీ అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం సాఫ్ట్‌వేర్ రంగంపై దృష్టిసారించి మొట్టమొదటిసారిగా మెడికల్ బీపీఓ మరియు కంప్యూటర్ అకౌంటెన్సీ ప్రారంభించి ఏఎస్ఎన్ ఇన్ఫోటెక్ సంస్థను స్థాపించారు. ఈ సంస్థకు జర్మనీ, అమెరికాలతో పాటుగా బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నంలో గల శాఖలలో సుమారు 3వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారు.

కమల్ బైద్ సమయాన్ని ఎప్పుడూ వృధా చేయరు. ఆయన స్వర్గీయ ఆళ్వార్‌దాస్ ప్రారంభించిన వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థకు అండదండలు అందిస్తూ వాకర్ డోనర్‌గా గుర్తింపు పొందారు. రోటరీ, లయన్స్ క్లబ్‌లకు ఆయన అందించిన విరాళం చెప్పలేనివి. 2022లో వాకర్ ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును వాకర్స్ ఇంటర్నేషనల్ సపోర్టింగ్ ప్రెసిడెంట్ అవార్డును సొంతం చేసుకున్నారు. మేజర్ డోనర్‌గా ఖ్యాతిగాంచి అతిపెద్ద దాత అవార్డును సొంతం చేసుకున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా నిరంతరం నడుస్తూ, నడకరులను ఉత్సాహపరుస్తూ, వివిధ వాకర్స్ క్లబ్‌లకు అవసరమైన విరాళాలను తక్షణం అందిస్తూ అనేకమంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ అపరదానకర్ణుడిగా, నిస్వార్థ ప్రజాసేవకుడుగా పేరుగాంచినందుకు 2022లో విశాఖ సమాచారమ్ ఉగాది పురస్కారాన్ని కూడా పొందగలిగారు.

కుబేర డోనర్‌గా 2022లో గుర్తింపుపొందారు. అలాగే ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎన్.సుబ్బారెడ్డి ద్వారా బెస్ట్ పీఆర్వో అవార్డును, బెస్ట్ కన్వెన్షన్ సపోర్టు అవార్డును, ప్రెసిడెంట్ స్పెషల్ రికగ్నేషన్ అవార్డును సొంతం చేసుకున్నారు. నిత్యం నవ్వుతూ అందరిని నవ్విస్తూ ఉత్సాహంగా ఎలా జీవించాలో ఆచరించి చూపించే అద్భుత వ్యక్తిగా కమల్ బైద్ విశాఖకే ఆణిముత్యంగా నిలుస్తున్నారు.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676